# జూబ్లీహిల్స్‌లో అగ్ని ప్రమాదం



2


TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

బుధవారం జూన్ 26,2024








సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం జూన్ 26,2024పేజీలు :8 వెల :రూ 6/-




## గెలుపోటములు తెలిసినా

# సభా యుద్ధం అనివార్యం



**ఎన్డీయే కూటమి బలం**

**292**





**ఇండియా కూటమి బలం**

**234**

# స్పీకర్ ఎన్నికపై కుదరని ఏకాభిప్రాయం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

లోక్‌సభ స్పీకర్ ఎన్నికకు పోటీ అనివార్యమైంది. ఎన్డీయే తరఫున గత లోక్‌సభ స్పీకర్, రాజస్థాన్‌లోని కోటా నుంచి గెలిచిన ఓం బిర్లా మళ్లీ నామినేషన్ వేయగా.. ఇండియా కూటమి తరఫున కేరళలోని మావెలిక్కర నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ సీనియర్ నేత కొడికున్నిల్ సురేశ్ పోటీకి దిగారు. దీంతో దాదాపు 48 ఏళ్ల తర్వాత ఈ పదవికి పోటీ జరగనుంది. సంప్రదాయానికి అనుగుణంగా డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే అంగీకరించకపోవడంతో ప్రతిపక్షం స్పీకర్ పదవికి చివరి నిమిషంలో అభ్యర్థిని అధికార పక్షం తీసుకుంటే.. డిప్యూటీ స్థానాన్ని తమకు ఇవ్వాలని సంప్రదాయాన్ని కొనసాగిద్దామని, అందుకు సహకరించాలని కోరారు. దీనికి ప్రతిపక్షాలు అంగీకరించినప్పటికీ.. ఉప సభాపతి పదవి కావాలన్న డిమాండును వినిపించాయి. కానీ ఎన్డీయే సమ్మతించలేదు. దీంతో ప్రతిపక్షాలు పోటీకి దిగాయి. నామినేషన్ గడువు ముగియడానికి కొన్ని నిమిషాల ముందు ఎన్డీయే, ఇండియా కూటమి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఫలితంగా స్పీకర్ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉండటంతో బుధవారం స్పీకర్ అభ్యర్థి ఎన్నిక జరగనుంది. ప్రస్తుతం సభలో ఎన్డీయేకు 293 మంది, ఇండియాకు 233 మంది సభ్యులున్నారు. ఓం బిర్లా ఎన్నిక లాంఛన ప్రాయమే. ఎన్నిక జరిగితే స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి అవుతుంది. 48ఏళ్ల తర్వాత తొలిసారి కానుంది. ఓటింగ్‌లో డివిజన్‌కు విపక్షం పట్టుబడితే సభ్యులకు స్లిప్‌లను పంపిణీ చేస్తారు. సభ్యులకు సీట్లు కేటాయించకపోవడంతోపాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థ పని చేయడం లేదు. దీంతో మాన్యువల్‌గా ఓటింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. స్వాతంత్ర్యానికి పూర్వం.. 1925 ఆగస్టు 24న అప్పటి 'సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ'కి ఎన్నికలు నిర్వహించారు. తర్వాత అదే పార్లమెంటుగా మారింది. 1925-1946 మధ్య ఆరుసార్లు సభాపతి పదవికి ఎన్నికలు అవసరమయ్యాయి. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. అదే సంవత్సరం స్పీకర్ పదవికి ఎన్నిక మిగతా 2 పేజీలో

## లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నియమితులు కానున్నారు. ఆయనను నియమించాలని కోరుతూ ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్‌కు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ మంగళవారం సాయంత్రం లేఖ రాశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన ఇండియా కూటమి నేతల భేటీలో రాహుల్‌ను విపక్ష నేతగా ఎన్నుకొన్నారు. అనంతరం సోనియా లేఖ పంపారు. రాహుల్ గాంధీ ఎన్నికను కూటమి సమావేశంలో ఆమోదించామని, ఆ తర్వాత సోనియా లేఖ రాశారని, మిగిలిన నియామకాలను తర్వాత చేపడతామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

**పదేళ్ల తర్వాత..**

రాహుల్ గాంధీ ఇప్పటిదాకా ఐదు సార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగుతున్నారు. వయనాడ్‌లోనూ గెలిచినా దానిని వదులుకున్నారు. మంగళవారం ఎంపీగా ఆయన లోక్‌సభలో రాజ్యాంగం చేతబట్టి ప్రమాణం చేశారు. కాంగ్రెస్‌కు పదేళ్ల తర్వాత ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. 2014, 2019లలో మొత్తం సీట్లలో 10శాతం దక్కించుకోకపోవడంతో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే అవకాశం రాలేదు. ఈసారి 99 సీట్లను గెలుచుకోవడంతో ఆ హోదా దక్కింది. 2004లో అధికారంలోకి రావడానికి మిగతా 2 పేజీలో

# ఎన్‌హెచ్‌ఎం నిధులు విడుదల చేయండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావాల్సిన రూ.693.13 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం దిల్లీలోని పార్లమెంటు భవనంలో కేంద్రమంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో వైద్యసేవలను మెరుగుపరిచేందుకు, ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రికి వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం నిబంధనలన్నింటినీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 5,519 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఎం పథకం కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.323.73 కోట్లు, 2024-25లో మొదటి త్రైమాసికానికి సంబంధించి రూ.138 కోట్లు, 2023-24లో రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.231.40 కోట్లు కలిపి మొత్తం రూ.693.13 కోట్లు రావాల్సి ఉన్నట్లు కేంద్రమంత్రికి విన్నవించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యమైనా అత్యవసర వైద్యసేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బంది ఇబ్బందులు పడకుండా 2023 అక్టోబరు నుంచి రాష్ట్ర వాటాతోపాటు కేంద్ర వాటానూ తామే విడుదల చేస్తూ వస్తున్నామని జేపీ నడ్డా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, దిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి ఉన్నారు. .తెలంగాణ ఎంపీలు, రాహుల్‌గాంధీ ప్రమాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. 18వ లోక్‌సభ సభ్యులుగా వారి ప్రమాణాన్ని ఆయన లోక్‌సభ గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా చూశారు



18వ లోక్‌సభ సభ్యులుగా వారి ప్రమాణాన్ని ఆయన లోక్‌సభ గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా చూశారు. ఆయనతోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎమ్మెల్యే గడ్డం వివేక్, మాజీ మంత్రి జానారెడ్డి ఉన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైన సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీలను కలిశారు. సోనియాగాంధీతో మిగతా 2 పేజీలో

# తొందరపడొద్దు.. భవిష్యత్తు భారాసదే

## ఫిరాయింపులపై సుప్రీంకోర్టులో కొట్లాడదాం

## ఎమ్మెల్యేలతో పార్టీ అధినేత కేసీఆర్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా భారాస మళ్లీ అధికారంలోకి వస్తుందని, భవిష్యత్తులో మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ఎమ్మెల్యేలకు భరోసా ఇచ్చారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన వచ్చిన నష్టమేమీ లేదని, ఎవరూ తొందరపడొద్దని సూచించారు. గతంలో మహారాష్ట్రలో జరిగిన పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు 2023లోనే స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, మూడు నెలల్లోగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని కేసీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఫిర్యాదు చేసి మూణ్నెల్లు దాటినా... ఇప్పటి వరకు స్పీకర్ చర్యలు తీసుకోలేదని, ఇదే విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు. మహారాష్ట్ర కేసులో ఏ న్యాయవాదులైతే వాదించారో... వారినే భారాస తరఫున సుప్రీంకోర్టులో వాదనలకు ఎంచుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం భారాస ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికపూడి గాంధీ, టి.ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, పార్టీ నాయకులు క్యామ మల్లేష్, రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో కలిసి కేసీఆర్ భోజనం చేశారు. మిగతా 2 పేజీలో

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



అక్షర విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

# ఎన్‌హెచ్‌ఎం నిధులు విడుదల చేయండి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావాల్సిన రూ.693.13 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం దిల్లీలోని పార్లమెంటు భవనంలో కేంద్రమంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో వైద్యసేవలను మెరుగుపరిచేందుకు, ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను కేంద్రమంత్రికి వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం నిబంధనలన్నింటినీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 5,519 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఎం పథకం కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.323.73 కోట్లు, 2024-25లో మొదటి త్రైమాసికానికి సంబంధించి రూ.138 కోట్లు, 2023-24లో రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.231.40 కోట్లు కలిపి మొత్తం రూ.693.13 కోట్లు రావాల్సి ఉన్నట్లు కేంద్రమంత్రికి విన్నవించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యమైనా అత్యవసర వైద్యసేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బంది ఇబ్బందులు పడకుండా 2023 అక్టోబరు నుంచి రాష్ట్ర వాటాతోపాటు కేంద్ర వాటానూ తామే విడుదల చేస్తూ వస్తున్నామని జేపీ నడ్డా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, దిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి ఉన్నారు.

ఎంపీల ప్రమాణానికి హాజరైన సందర్భంగా లోక్‌సభ లాబీలో కాంగ్రెస్ అగ్రనాయకురాలుసోనియాగాంధీతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో ప్రియాంకా గాంధీగ్యాలరీ నుంచి తిలకించి..

తెలంగాణ ఎంపీలు, రాహుల్‌గాంధీ ప్రమాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. 18వ లోక్‌సభ సభ్యులుగా వారి ప్రమాణాన్ని ఆయన లోక్‌సభ గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా చూశారు. ఆయనతోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఎమ్మెల్యే గడ్డం వివేక్, మాజీ మంత్రి జానారెడ్డి ఉన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైన సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీలను కలిశారు. సోనియాగాంధీతో కొంతసేపు మాట్లాడారు.

# లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

### పదేళ్ల తర్వాత..

రాహుల్ గాంధీ ఇప్పటిదాకా ఐదు సార్లు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగుతున్నారు. వయనాడ్‌లోనూ గెలిచినా దానిని వదులుకున్నారు. మంగళవారం ఎంపీగా ఆయన లోక్‌సభలో రాజ్యాంగం చేతబట్టి ప్రమాణం చేశారు. కాంగ్రెస్‌కు పదేళ్ల తర్వాత ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. 2014, 2019లలో మొత్తం సీట్లలో 10శాతం దక్కించుకోకపోవడంతో ప్రతిపక్ష నేత పాత్ర పోషించే అవకాశం రాలేదు. ఈసారి 99 సీట్లను గెలుచుకోవడంతో ఆ హోదా దక్కింది. 2004లో అధికారంలోకి రావడానికి ముందు సోనియాగాంధీ 4 ఏళ్ల 98 రోజులపాటు ప్రతిపక్ష నేతగా కొనసాగారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ కూటమి అధికారంలో కొనసాగింది.

1969 వరకూ ప్రతిపక్ష నేతకు ఎలాంటి గుర్తింపు, హోదా, ప్రత్యేకాధికారాలు ఉండేవి కావు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత జీతభత్యాల చట్టం-1977 ద్వారా ప్రత్యేక గుర్తింపునివ్వడం మొదలుపెట్టారు. 1989 డిసెంబరు 18 నుంచి 1990 డిసెంబరు 23వరకూ రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. దీంతో ప్రతిపక్ష నేతలుగా పని చేసిన ప్రత్యేక రికార్డు రాహుల్ గాంధీతోపాటు, ఆయన తండ్రి, తల్లికి దక్కినట్లయింది. 7, 8 లోక్‌సభలతోపాటు, 16, 17 లోక్‌సభల్లో గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతలెవరూ లేరు. ఇప్పుడు 18వ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ వ్యవహరించనున్నారు.

1970 జూన్ 19న జన్మించిన రాహుల్ గాంధీ 2004 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2004, 2009, 2014లలో అమేఠీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వరుసగా గెలుపొందారు. 2019లో అమేఠీ, వయనాడ్ నుంచి పోటీ చేశారు. అమేఠీలో ఓడిపోయి వయనాడ్‌లో గెలిచారు. 2024లో రాయ్‌బరేలీ, వయనాడ్‌ల నుంచి పోటీ చేసి రెండు చోట్లా విజయం సాధించారు. వయనాడ్‌కు రాజీనామా చేసి ప్రస్తుతం తన తాత, నానమ్మ, అమ్మ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నియోజకవర్గానికి ఎంపీగా కొనసాగాలని నిర్ణయించుకున్నారు. 2008 నుంచి 2013 వరకు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, 2013 నుంచి 2016 వరకు కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, 2017 నుంచి 2019 వరకు కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ పని చేశారు.

### ఎన్డీయేతో ఇండియా ఢీ

ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉండటంతో బుధవారం స్పీకర్ అభ్యర్థి ఎన్నిక జరగనుంది. ప్రస్తుతం సభలో ఎన్డీయేకు 293 మంది, ఇండియాకు 233 మంది సభ్యులున్నారు. ఓం బిర్లా ఎన్నిక లాంఛన ప్రాయమే. ఎన్నిక జరిగితే స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి అవుతుంది. 48ఏళ్ల తర్వాత తొలిసారి కానుంది. ఓటింగ్‌లో డివిజన్‌కు విపక్షం పట్టుబడితే సభ్యులకు స్లిప్‌లను పంపిణీ చేస్తారు. సభ్యులకు సీట్లు కేటాయించకపోవడంతోపాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థ పని చేయడం లేదు. దీంతో మాన్యువల్‌గా ఓటింగ్ నిర్వహించాల్సి ఉంటుంది.

### 1925-1946 మధ్య ఆరు సార్లు..

స్వాతంత్ర్యానికి పూర్వం.. 1925 ఆగస్టు 24న అప్పటి 'సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ'కి ఎన్నికలు నిర్వహించారు. తర్వాత అదే పార్లమెంటుగా మారింది. 1925-1946 మధ్య ఆరుసార్లు సభాపతి పదవికి ఎన్నికలు అవసరమయ్యాయి.

1952లో తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ, రాజ్యసభలు ఏర్పాటయ్యాయి. అదే సంవత్సరం స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అందులో శంకర్ శాంతారామ్‌పై మౌలాంకర్ విజయం సాధించారు. 1976లో (ఎమర్జెన్సీ సమయంలో) బలిరామ్ భగత్, జగన్నాథ్ రావు పోటీ పడగా.. భగత్ విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఏకాభిప్రాయంతోనే జరుగుతోంది.

### విప్ జారీ చేసిన కాంగ్రెస్

స్పీకర్ ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసింది. బుధవారం ఎంపీలంతా సభకు హాజరుకావాలని కోరింది.

### గెలుపోటములు ముఖ్యం కాదు
### -సురేశ్

స్పీకర్ ఎన్నికలో గెలుపోటములు ముఖ్యం కాదని, సంప్రదాయాన్ని గుర్తు చేయడానికేనని ఇండియా కూటమి అభ్యర్థి సురేశ్ స్పష్టం చేశారు. గత రెండు ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా లేదని డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వలేదని, ఇప్పుడు ఆ హోదా వచ్చాక ఇవ్వకపోవడమేమిటని ప్రశ్నించారు.

### డిప్యూటీ ఇస్తే సహకరించేవాళ్లం
### -రాహుల్ బుధవారం జూన్ 26,2024

డిప్యూటీ స్పీకర్ పదవి విపక్షాలకు ఇస్తే స్పీకర్ ఎన్నికకు సహకరించేవారమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీనికి ఎన్డీయే సిద్ధంగా లేనందునే పోటీ చేయాలని నిర్ణయించ్చామని తెలిపారు.

### మమ్మల్ని సంప్రదించలేదు
### -తృణమూల్

ఇండియా కూటమి అభ్యర్థిని నిర్ణయించే ముందు తమను సంప్రదించలేదని తృణమూల్ పేర్కొంది. అందుకే మద్దతుగా సంతకాలు చేయలేదని స్పష్టం చేసింది. తమ నిర్ణయాన్ని మమతా బెనర్జీ వెల్లడిస్తారని ఆ పార్టీ ఎంపీ అభిషేక్ బెనర్జీ మీడియాకు తెలిపారు.

### 3 సార్లు ఎంపీగా గెలిచిన బిర్లా

61ఏళ్ల ఓం బిర్లా స్పీకర్‌గా ఎన్నికైతే రెండుసార్లు ఆ పదవిని చేపట్టిన ఐదో వ్యక్తి అవుతారు. ఇందులో బలరాం ఝాఖడ్ ఒక్కరే పదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేశారు. 3 సార్లు ఎమ్మెల్యేగా, 3సార్లు ఎంపీగా గెలిచిన ఓం బిర్లా రాజస్థాన్‌కు చెందిన నేత. భాజపా యువమోర్చా నుంచి నేతగా ఎదిగారు. 2014లో ఎన్నికైన ఆయన లోక్‌సభలో 86శాతం హాజరును నమోదు చేసుకున్నారు. 671 ప్రశ్నలడిగారు. 2019లో గెలిచాక అనూహ్యంగా స్పీకర్ అయ్యారు.

### అత్యంత సీనియర్ సురేశ్

కేరళలోని దళిత కుటుంబానికి చెందిన 62 ఏళ్ల కొడికున్నిల్ సురేశ్ ఎనిమిది సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రస్తుత సభలో ఆయనే అత్యంత సీనియర్ సభ్యుడు. 2009లో ఆయన ఎన్నికను కేరళ హైకోర్టు కొట్టేసింది. అయితే సుప్రీంకోర్టులో ఆయనకు ఊరట దక్కింది. ఇటీవలి ఎన్నికల్లో ఆయన మావెలిక్కర నుంచి 10,000 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1989 నుంచి గెలుస్తూ వస్తున్న ఆయన మధ్యలో 1998, 2004లలో ఓడిపోయారు.

### ఎంపీలకు తెదేపా విప్

లోక్‌సభ స్పీకర్ ఎన్నిక నేపథ్యంలో తమ ఎంపీలకు తెదేపా విప్ జారీ చేసింది. బుధవారం ఉదయం 11 గంటల నుంచి సభలో తప్పనిసరిగా ఉండాలని, ఎన్డీయే అభ్యర్థికి ఓటేయాలని సూచిస్తూ మంగళవారం పార్టీ చీఫ్ విప్ హరీష్ బాలయోగి విప్ జారీ చేశారు. మరోవైపు బుధవారం ఉదయం 9.30 గంటలకు పార్లమెంటరీ పార్టీ నేత శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షతన జరిగే సమావేశంలో ఎంపీలకు ఓటింగ్‌పై అవగాహన కల్పించనున్నారు.

### ఓం బిర్లాకు వైకాపా మద్దతు?

లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా పోటీచేస్తున్న ఓం బిర్లాకు వైకాపా మద్దతు తెలిపే అవకాశాలున్నాయి. ఆ పార్టీకి నలుగురు ఎంపీలున్నారు. తమ పార్టీ ఇంకా ఈ విషయంలో నిర్ణయం తీసుకోలేదని, బుధవారం నిర్ణయం చెబుతామని ఎంపీ మిథున్‌రెడ్డి తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో అగ్ని ప్రమాదం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్ నంబర్ వన్‌లోని సీవీఆర్ న్యూస్ ఛానల్ పక్కన ఉన్న భవనంలోని నాలుగో అంతస్తులో ఒక్కసారిగా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. మొదటి ఆరు అంతస్తులను పార్కింగ్ నిమిత్తం వినియోగిస్తుండగా మిగిలిన అంతస్తుల్లో పలు సంస్థలు కొనసాగుతున్నాయి. నాలుగో అంతస్తులో మంటలు రావడంతో పైన ఉన్న ఉద్యోగులు అప్రమత్తమై కిందకు పరుగులు తీశారు. మంటల కారణంగా ఫర్నిచర్, తదితర సామగ్రి మంటల్లో దగ్ధమయ్యాయి. జూబ్లీహిల్స్, ఫిలింనగర్ అగ్నిమాపక కేంద్రాల సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ప్రమాదానికి గల కారణాలను గుర్తిస్తున్నామని అగ్నిమాపక అధికారి సాయినాథ్‌రెడ్డి తెలిపారు.మరో ప్రమాదంజూబ్లీహిల్స్‌లోని ఫ్యాబ్ ఇండియా భవనంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా దట్టంగా పొగ అలముకుంది. దీంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది లోపల పనిచేస్తున్న వారిని బయటకు పంపించారు.

# తొందరపడొద్దు.. భవిష్యత్తు భారాసదే

## ఫిరాయింపులపై సుప్రీంకోర్టులో కొట్లాడదాం

## ఎమ్మెల్యేలతో పార్టీ అధినేత కేసీఆర్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా భారాస మళ్లీ అధికారంలోకి వస్తుందని, భవిష్యత్తులో మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ఎమ్మెల్యేలకు భరోసా ఇచ్చారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన వచ్చిన నష్టమేమీ లేదని, ఎవరూ తొందరపడొద్దని సూచించారు. గతంలో మహారాష్ట్రలో జరిగిన పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు 2023లోనే స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, మూడు నెలల్లోగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని కేసీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఫిర్యాదు చేసి మూణ్నెల్లు దాటినా... ఇప్పటి వరకు స్పీకర్ చర్యలు తీసుకోలేదని, ఇదే విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారు. మహారాష్ట్ర కేసులో ఏ న్యాయవాదులైతే వాదించారో... వారినే భారాస తరఫున సుప్రీంకోర్టులో వాదనలకు ఎంచుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం భారాస ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికపూడి గాంధీ, టి.ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, పార్టీ నాయకులు క్యామ మల్లేష్, రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో కలిసి కేసీఆర్ భోజనం చేశారు.

ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, టి.ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్‌లతో మాట్లాడుతున్న కేసీఆర్. చిత్రంలో టి.హరీశ్‌రావు అనంతరం రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... "భారాస ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడడంపై పార్టీ సీరియస్‌గా దృష్టిపెట్టింది. ఈ అంశంపై గతేడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునే ప్రాతిపదికగా తీసుకొని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిద్దాం. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఇలాంటి పరిణామాలు గతంలో వైఎస్ హయాంలోనూ జరిగాయి. అయినా మనం భయపడలేదు. ఇప్పుడు కూడా తిరిగి ప్రజల మద్దతు మనకే లభిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులెవరూ అధైర్యపడొద్దు. పార్టీ, నేనూ ఎప్పుడూ అండగా ఉంటాం. ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడదాం. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో కొత్త కమిటీలను ఏర్పాటు చేసుకుందాం. కొందరు నాయకులు వెళ్లినా ప్రజలు మనతోనే ఉన్నారు. వారి విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు కృషి చేద్దాం. ఇక నుంచి వరుసగా సమావేశాలు నిర్వహించుకుందాం" అని స్పష్టంచేశారు.

తన వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, టి.ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్‌లతో మాట్లాడుతున్న కేసీఆర్. చిత్రంలో టి.హరీశ్‌రావు అనంతరం రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... "భారాస ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడడంపై పార్టీ సీరియస్‌గా దృష్టిపెట్టింది. ఈ అంశంపై గతేడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునే ప్రాతిపదికగా తీసుకొని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిద్దాం. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఇలాంటి పరిణామాలు గతంలో వైఎస్ హయాంలోనూ జరిగాయి. అయినా మనం భయపడలేదు. ఇప్పుడు కూడా తిరిగి ప్రజల మద్దతు మనకే లభిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులెవరూ అధైర్యపడొద్దు. పార్టీ, నేనూ ఎప్పుడూ అండగా ఉంటాం. ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడదాం. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో కొత్త కమిటీలను ఏర్పాటు చేసుకుందాం. కొందరు నాయకులు వెళ్లినా ప్రజలు మనతోనే ఉన్నారు. వారి విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు కృషి చేద్దాం. ఇక నుంచి వరుసగా సమావేశాలు నిర్వహించుకుందాం" అని స్పష్టంచేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

## రాత్రి వేళలో వెలుగును కోల్పోయిన మహనీయులు వెలగని లైట్లు పై పట్టించుకోని అధికారులు స్పెషల్ ఆఫీసర్ అయిన స్పందించాలి



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో గత పది రోజుల నుండి మహనీయుల విగ్రహాల ముందు రాత్రి వేళలో హైమాక్స్ లైట్లు వెలగడం లేదు.అదేవిధంగా వీడి లైట్లు కూడా వెలగక గ్రామ ప్రజలు అనేకమైన ఇబ్బందులు పడుతూ రాత్రి వేళలో వెళ్లే పరిస్థితి ఏర్పడింది. వర్షాకాలం ప్రారంభం అయినందువలన రాత్రివేళలో పాములు,తేళ్లు అనేకమైన విషజీవులు రోడ్లపై సంచరించే అవకాశం ఉంటుంది. అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకపోయినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కాబట్టి ఉన్నతాధికారైనటువంటి స్పెషల్ ఆఫీసర్ అయిన స్పందించి వెలగని వీధిలైట్లను, మహనీయుల విగ్రహాల ముందు హైమాక్స్ లైట్లు వేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సిద్దిపేట బాలాజీ బార్లో అగ్నిప్రమాదం



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట జిల్లా కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఉన్న బాలాజీ బార్ అండ్ రెస్టారెంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం అటుగా వెళు న్న కొందరు బార్లో నుంచి పొగలు రావడాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. పొగలు తీవ్రతరమై మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మరియు పోలీసులు సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు

## యువత గంజాయికి బానిసలు కావద్దు మత్తు పదార్థాలకు అలవాటు కావొద్దు యువత వీపనగండ్ల స్థానిక ఎస్సై నందికర్



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు స్థానిక ఎస్సై నందీకర్ విద్యార్థులు ఎవరు కూడా గంజాయికి బానిసలు కావద్దని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయికి బానిసలు అవుతే,తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్నా ఆశలు వృధా అయితాయని విద్యార్థులకు తెలిపారు.కాబట్టి మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉంటే తల్లిదండ్రులకు,గురువులకు,ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన వారు అవుతారని తెలిపారు. అదేవిధంగా మద్యానికి,ధూమపాడానికి చిన్న వయసులోనే విద్యార్థులు బానిసలై ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఎవరు కూడా ఇలాంటి మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి,కానిస్టేబుల్ సురేష్,హెూమ్ గార్డ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## 317 జీవో సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### కమిటీల పేరుతో కాలయాపన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### ఉద్యోగ, ఉపాధ్యాయులను సొంత జిల్లాకు పంపాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపులో 317 జీవో బాధితుల పాత్ర మరువలేనిది

### బాధితుడు మంగలి రాజు



అక్షరవిజేత వికారాబాద్ ప్రతినిధి
317 జీవ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బాధితుడు మంగలి రాజు అన్నారు.మంగళవారం మంగలి రాజు అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ,కెసిఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన తప్పుడు జీవో 317 జీవో రావడానికి కారణం కొంతమంది ఉద్యోగ సంఘాల స్వార్థం అని అన్నారు .ఆ స్వార్థం పూర్తిగా తెలుసుకోకుండానే ఉద్యోగ సంఘాల మాటలు విని ఎంతోమంది స్థానికతను కోల్పోయేటట్లు చేశారు. ఈ జీవో వల్ల ఎంతోమంది ఉద్యోగులు తమ ప్రాణాలు కోల్పోయారని, మానసికంగా ఎంతో బాధను అనుభవించారని అన్నారు. ఎన్నో రోగాలకు గురి అవుతున్నారని, వందల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నారని,న్యాయ పోరాటంలో భాగంగా ధర్నాలు చేస్తే నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేసి ఈడ్చుకుంటూ పోయి జైలో పెట్టడం ఏంటని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇలా ఉద్యోగులను చాలా ఇబ్బందులకు గురి చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించారని, మేము చేసిన ధర్నాలకు మేము అండగా ఉన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచి మేము మా ప్రభుత్వం వస్తే తప్పకుండా 317 జీవో సమస్యను పరిష్కరించి సొంత జిల్లాకు పంపిస్తామని మాట ఇచ్చారు. కానీ ఇప్పుడు బదిలీలు, ప్రమోషన్స్, అప్గ్రేడేషన్ అన్ని జరిగిపోతున్నాయి. 317 జీవో కమిటీ వేశారని, ఎన్నో సమస్యలు అప్గ్రేడ్ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా తొందరగా 317 జీవో సమస్యను పరిష్కరించి ఉద్యోగ, ఉపాధ్యాయులను సొంత జిల్లాకు పంపాలని బాధితుడు మంగలి రాజు అన్నారు.లేని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ కి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు.

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన ఆల్కాలిక్ మెటల్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ సభ్యులు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, సారెగూడెం లోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన ఎం.రాము గౌడ్, మరియు అతని ప్యానెల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీ అడ్వైజర్లుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి ని కమిటీ సభ్యులు, ఉద్యోగులు ఎం.రాము గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి, అభినందించారు. కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ఉద్యోగుల సంక్షేమం కొరకు యూనియన్ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి యూనియన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, సీనియర్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సదానందం, యాదగిరి, ప్రధాన కార్యదర్శి కె.శంకర్ మరియు కమిటీ సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## జులై 7న వరంగల్ జరిగే 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల కేంద్రంలో మొలకలపల్లి పరుశరాముడు మాదిగ ఎంఎస్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో జులై 7న వరంగల్ లో జరగబోయే 30 ఎలా మాదిగల ఆత్మగౌరవ సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడు బోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఎమ్మార్పీ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు వికలాంగులు వితంతులు పెన్షన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసినపోరాట మే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు.ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటమే సమాజంలో అన్ని వర్గాలకు మేలు కలిగిందని తెలిపారు.తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు మాకు అంతిమ లక్ష్యం అని అన్నారు.

## మహనీయుల విగ్రహాల ముందు వెలుగని హైమాక్స్ లైట్లు..!! విగ్రహాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే స్పెషల్ ఆఫీసర్ బాధ్యతనే..!!

### మీసాల రామన్న మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ముందు హైమాక్స్ లైట్లు వెలగాక గత పది రోజులు కావస్తుంది. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ విలేకరుల సమావేశంలో ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలకు రాత్రి వేళలో వెలుతురు లేదని హైమాక్స్ లైట్లు పనిచేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. మహనీయుల విగ్రహాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన పూర్తి బాధ్యత వీపనగండ్లకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్ బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి హైమాక్స్ లైట్లు రిపేరు చేయించాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్నమాదిగ డిమాండ్ చేశారు.

## బీడీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలి, తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పి. వెంకటేష్



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లా, మరికల్:ధన్వాడ, మరికల్, జిన్నారం లో రింగి బీడీల సమావేశానికి ముఖ్య అతిథి ఏఐటీసీ అండ్ బీడీ వర్కర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వెంకటేష్ కార్యక్రమానికి పి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమల మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు పిఎఫ్, గ్రాటివీట్, ఈఎస్ఐ, పింఛన్ సౌకర్యాలు కల్పించాలని వారి యజమానులకు గుర్తు చేశారు. కార్మికులకు 20, 30 సంవత్సరాలు నుండి బీడీ పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారని వారికి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారికి పింఛన్ సౌకర్యాలు కల్పించాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్మికులకు 1000 బీడీలకు గాను 27 రూపాయల 50 పైసలు ఇవ్వడానికి యజమానులు అంగీకరించారు. వారికి కృత కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో సుజాత, లక్ష్మి, భాగ్య, మంజుల, యాదమ్మ ,లావణ్య, వరలక్ష్మి, తిరుపతమ్మ, లావణ్య, సుజాత ,స్వాతి, మాధవ్ అమ్మ కార్మికులు పాల్గొన్నారు.



విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION


## వాహన రాకపోకలను ప్రారంభించిన ఎమ్మెల్యే





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం అందవెల్లిలో పెద్దవాగు బ్రిడ్జి పై నుంచి వాహన రాకపోకలను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇది ప్రజా విజయమన్నారు. సహకరించిన జిల్లా కలెక్టర్, ఆర్%ఴ%బీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.
ఎమ్మెల్యే ఆటోలో జగన్నాథ్ పూర్ వైపు వెళ్లి వాహన రాకపోకలను ప్రారంభించారు. 24గంటల్లోనే వాహనాల రాకపోకలను పునరుద్ధరించడం ప్రజా విజయమన్నారు.

## చుక్కల దుప్పిని కాపాడిన గ్రామస్తులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
ఊర కుక్కలు వెంటపడి తరుముతున్న నేపథ్యంలో చుక్కల దుప్పిని కొత్త సార్సాల గ్రామస్తులు కాపాడారు. మంగళవారం ఉదయం కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం కొత్త సార్సాల గ్రామ సమీపానికి వచ్చిన చుక్కల దుప్పిని కుక్కలు ఒక్కసారిగా చుట్టు ముట్టాయి. దాని అరుపులు విన్న గ్రామస్తులు కుక్కలను తరిమి దుప్పికి తమ వద్ద ఆశ్రయం కల్పించి. అనంతరం అటవిసాఖ అధికారులకు సమాచారం అందించారు.

## ధర్మన్న కుంట చెరువులో వేసిన మొరం మట్టిని తొలగించాలి....

**నారాయణపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్.**




అక్షర విజేత మరికల్/ ధన్వాడ:
మరికల్‌బీ నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల కేంద్రంలో గల ధర్మన్న కుంట చెరువులో వేసిన మొరం మట్టి ని తొలగించాలంటూ నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ చెరువును కొందరు లోగుట్టుగా కబ్జా గురి చేసేందుకు లోగుట్టుగా కుట్రలు చేస్తున్నారన్నారు. అట్టి ధర్మన్న కుంట చెరువులో నీళ్లు నిలువకుండా మట్టిమరంను వేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ వర్షాకాలంలో చెరువులు నీటితో కనిపించాలన్నారు. చెరువులు కబ్జా గురి చేసేందుకు చేస్తున్న కుట్రలను సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరికల్ ధర్మన్న కుంట చెరువు దాదాపు 20 ఎకరాల ఐదు గుంటల భూమి ఉందన్నారు. ఇట్టి చెరువులో మట్టిని తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయన జిల్లాస్థాయి అధికారులను కోరారు. ధర్మన్న కుంట చెరువులో మట్టిని తొలగించలేని ఎడల సిపిఐ ఆధ్వర్యంలో మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయం తో పాటు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఆర్కె పురం లోని ఆదిత్య భారత్ బజార్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ అల్కాపురి కాలనీ అమర్, నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆదిత్య భారత్ బజార్ ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు బండి మధుసూదన్ రావు, చిలుక ఉపేందర్ రెడ్డి, పున్న గణేష్ నేత,గట్ల రవీంద్ర, జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, సైదులు, శ్రీధర్,శ్రవణ్, శశి యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, విప్లవ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం

అక్షర విజేత ఖమ్మం
ఖమ్మం: ఖమ్మం ఎంపీ గా రామసహాయం రఘు రాం రెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి..భారీ మెజారిటీ సాధించి, రాష్ట్ర%శీ%లోనే రెండో స్థానంలో నిలిచి న విషయం విదితమే. తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తెలంగాణ ఎంపీల తరఫున హాజరయ్యేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు ఢిల్లీ చేరుకున్నారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు ముఖ్య నాయకులు కూడా తరలివెళ్లారు

## ఈరోజు కేంద్ర రక్షణశాఖ మంత్రిని కలిసిన ముఖ్యమంత్రి, ఎంపీలు రఘురాం రెడ్డి బృందం



అక్షర విజేత ఖమ్మం
ఖమ్మం: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలు సోమవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డితో పాటు మిగతా లోక్ సభ సభ్యులకు కేంద్ర మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న కీలక అంశాలను కేంద్ర మంత్రి ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రఘురా%శీ% రెడ్డి తో పాటు ఇతర ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్ రెడ్డి, సురేష్ షెట్కర్, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ ఉన్నారు

## సబిత ఇంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతిమేడం మర్యాదపూర్వకంగా కలిశారు
హైదరాబాదు శ్రీనగర్ కాలనీలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, నివాసంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో గత 7 సంవత్సరాల నుండి సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ అందిస్తున్న సేవలు ఓపెన్ 8%ష్ట. 10ష్ట% క్లాస్ . స్కిల్స్ డెవలప్మెంట్ కోర్సులు మరియు డ్వాక్రా మహిళాలకు ఫ్యాషన్ డిజైనింగ్ కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ శిబిరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయాలని సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ వారికి తమ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని సబిత ఇంద్రారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ సార్, రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ పెద్దలు కర్రెల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, మోదిని శివప్రసాద్, పులిపాటి శ్రీనివాస్, మిద్దింటి ప్రభాకర్, పాల్గొన్నారు

## జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఇంటర్ స్టేట్స్ ఇన్విటేషనల్ కరాటే డు ఛాంపియన్ షిప్ 2024 " పోటీలలో ఆర్. వి. యస్. సి. వి. యస్. ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విధ్యార్ధులకు బహుమతులు.



అక్షర విజేత చిలకలూరిపేట
"ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ %–% 2024" పోటీలు ఈ నెల 23 వ తేదీన చిలకలూరిపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగాయి. ఈ పోటీలలో స్థానిక ఆర్. వి. యస్. సి. వి. యస్. ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన విధ్యార్ధులు చేపూరి నిఖిలా సాయి, చేపూరి జ్ఞాన లక్ష్మీ మరియు వూటుకూరి హేమంత్ లు గోల్డ్ మెడల్ మరియు బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. దీనిని పురస్కరించుకొని మంగళవారం స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెక్రెటరీ %ఴ% కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్, ప్రిన్సిపాల్ షేక్ గౌస్, కరాటే ఉపాధ్యాయుడు రాజ మరియు అధ్యాపక బృందం పాల్గొని విజేతలను అభినందించారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం



అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంగునూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది మొత్తం 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు రేపు అందజేయడం జరుగుతుంది.

## దుష్ట శిక్షణకు దైవబలం ఎప్పుడూ తోడుగానే ఉంటుంది: ప్రత్తిపాటి

**గణపవరం శ్రీ కోదండ రామాలయం వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి.**



అక్షర విజేత గణపవరం
దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ఎల్లవేళలా దైవబలం తోడుగానే ఉంటుందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నది కూడా అదే అన్నారాయన. ప్రజలకు మంచి చేయాలన్న సత్సంకల్పంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ఎలాంటి ఆపద దరి చేరలేదని విశ్వాసం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. మంగళవారం నాదెండ్ల మండలం గణపవరంలో శ్రీ కోదండ రామాలయం ద్వితీయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ కార్యక్రమంలో సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. వందలాది భక్తుల మధ్య వేద పండితులు కల్యాణం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల నుంచి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి సంక్షేమపాలనకు ఈ ఏడాది మంచివర్షాలు కూడా తోడై పాడిపంటలు, ఉపాధి అవకాశాలతో రాష్ట్రం కళకళలాడాలని ఆ దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని పెత్తనం చెలాయించడం అన్నట్లు కాకుండా బాధ్యతగా భావించే చంద్రబాబు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి స్థానంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. ఈ విచక్షణ మరిచి.. ప్రజలు ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఒక్కఛాన్స్‌తో చేతిలో అధికారం ఉంది కదా అని అడుగడుగునా బరి తెగించిన వైకాపా నేతలు వారి పాపాల ఫలితంగానే రోడ్డున పడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు ప్రత్తిపాటి పుల్లారావు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

## సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ గా నందులాల్ నాయక్ ఎన్నిక



అక్షరవిజేత మహబూబాబాద్
మంగళవారం శనిగాపురం సేవాలాల్ గుడి ప్రాంగణంలో జరిగిన సేవాలాల్ సేన సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీని రద్దు చేస్తూ నూతన నియామకం చేపట్టడం కోసం జిల్లా కన్వీనర్ గా గుగులోత్ నందులాల్ నాయక్ ను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ చేతులమీదుగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి జాతీయ నాయకులకు సంజీవ నాయక్ కు కృతజ్ఞలు తెలియజేశారు.త్వరలో మానుకోట జిల్లాలోని18మండలాల కమిటీలను నియమించిన తదుపరి మానుకోట జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సదస్సుకు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్,రాష్ట్ర ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్,జిల్లా కమిటీ నాయకులు బాదావత్ రాంబాబు నాయక్ మాలోత్ సురేష్ నాయక్,బోడ దిలీప్ నాయక్,బోడ సుమన్ నాయక్,జరుపుల బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న పాపన్న ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: పేట జిల్లా నర్వ మండలం లోని లంకాల గ్రామానికి చెందిన ఉప్పరి పాపన్న అనారోగ్యంతో మహబూబ్నగర్ చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మంగళవారం నాడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, నర్వ మాజీ సర్పంచ్ బంగ్లా స్వాతి లక్ష్మీకాంత్ రెడ్డిలు పరామర్శించారు. అదేవిధంగా మరికల్ మండలం పుట్టగడ్డ అప్పంపల్లి గ్రామానికి చెందిన మాలే పెద్ద బాల్రెడ్డి ఏరువాక పండుగ రోజు కిందపడి గాయాల పాలు కావడంతో ఎస్వీఎస్ ఆసుపత్రి దవఖానలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని బాల్ రెడ్డి ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, నర్వ గ్రామ మాజీ గ్రామ సర్పంచ్ స్వాతి లక్ష్మీకాంత్ రెడ్డిలు పరామర్శించారు.

## అనధికారికంగా డబుల్ బెడ్ రూంలోఉంటున్న వారిని ఖాళీ చేయించిన అధికారులు



కొండపాక జూన్25అక్షరవిజేత
కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అనధికారికంగా ఉంటున్న వారిని కాళీ చేయించి అధికారులు ఇళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం పల్లి గ్రామంలో 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. ఇందులో 41 ఇళ్లను అర్హులకు కేటా యించారు రెండో జాబితాలో 19 ఇండ్లను తర్వాత పంపిణీ చేస్తామని అనుకున్నారు కానీ చేయలేకపోయారు . దాంతో అవి అలాగే ఉండిపోయాయి . ఎవరికి కేటాయించని ఇండ్లలో గ్రామానికి చెందిన పలువురు స్వాధీనం చేసుకొని నివాసం ఉంటున్నారు. అధికారికంగా కేటాయించకున్నప్పటికీ ఇళ్లలో ఉంటున్న విషయం అధికారులకు తెలియడంతో నోటీసులు అందజేశారు. ఖాళీ చేయమని చెప్పినప్పటికీ చేయకపోవడంతో మంగళవారం తహసిల్దార్ దిలీప్ నాయక్ ఆర్ ఐ బాలకిషన్ ఆధ్వర్యంలో త్రీ టౌన్ పోలీసుల సహకారంతో సిబ్బంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అక్రమంగా ఉంటున్న వారి ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇంట్లోని సామాను బయటపెట్టారు. తాళాలు వేసి ఇళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## సీ.ఎం. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రూ. రెండు లక్షల రుణమాఫీ ప్రకటనపై కాంగ్రెస్ నాయకులు రైతుల హర్షాతిరేకాలు



అక్షర విజేత,తాండూరు : సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని గట్టేకించడంలో పాటు, పదేళ్ళ బిఆర్ఎస్ పార్టీ పాలనలో అప్పుల ఊబీలో ఉన్న అన్నదాతలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రిమండలి ఓకే దఫాలో రైతు రుణమాఫీ చేస్తున్నట్లుగా స్పష్టమైన హామీ ఇవ్వడంతో సోమవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాలాభిషేకం కార్యక్రమాలు చేపట్టారు.తాండూరు నియోజకవర్గ%శీ% లోని బషీరాబాద్, యాలాల్, తాండూరు, పెద్దేముల్, కోట్ పల్లి మండల కేంద్రాల్లో, తాండూరు మున్సిపల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా ఒకే దఫాలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఎన్నికలకు ముందే రేవంత్ రెడ్డి పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూడటం జరిగింది. కాబట్టి వరంగల్ రైతు డిక్లరేషన్ సభలోనే రైతు రుణమాఫీ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చిన వెంబడే గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా వెనుకడుగు వేయకుండా రుణమాఫీ చేస్తున్నట్లుగా ప్రకటించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల రిమాండ్: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐ.పి.ఎస్..

అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:
మరికల్: ముగ్గురు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బు సంపాదించడం కోసం నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో మరియు మద్దూర్ మండలంలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగింద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ తెలిపారు.మంగళవారం సాయంత్రం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ నిందితుల వివరాలు వెల్లడించారు. తేదీ 24.06.2024 నాడు సాయంకాలం సమయములో కోస్గి పోలీసు వారు శివాజీ చౌరస్తా లో నాకా బందీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదముగా కనిపించగా వారు కోస్గి పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా కోస్గి పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన ఎం. నరేశ్ మరియు వారి సిబ్బంది ఆద్వర్యములో అట్టి ముగ్గురు వ్యక్తులను పట్టుకోని వారిని కోస్గి పోలీసు స్టేషన్ కి తీసుకు వచ్చి విచారించగా వారి పేర్లు 1). గడ్డమీది రామకృష్ణ, వృత్తి: డ్రైవరు,నివాసము: చిన్న వార్వాల్ గ్రామము మరియు గండీడ్ మండలము, మహబూబ్ నగర్ జిల్లా, 2). నంచెర్ల శ్రీను , వృత్తి:వ్యవసాయం,నివాసము: చిన్న వార్వాల్ గ్రామము మరియు గండీడ్ మండలము మరియు 3). గజ్జి రమేశ్ , పల్లె రమేశ్ వృత్తి: వ్యవసాయం,నివాసము: సాలనగర్ గ్రామము మరియు గండీడ్ మండలం లో ముగ్గురు కలిసి గత కొద్ది సంవత్సరాలుగా మద్యము త్రాగుటకు మరియు జల్సాలు చేయుటకు అలవాటుపడి సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో వారు ముగ్గురూ కలిసి చిన్న చిన్న దొంగతనాలు చేసుకుంటూ దొంగతనము చేసిన సొమ్మును అమ్ముకొని వచ్చిన డబ్బులను ముగ్గురూ సమానముగా పంచుకుంటూ మద్యం త్రాగుతూ జల్సాలు చేసేవాళ్ళు. అట్టి క్రమములోనే పైన తెలిపిన ముగ్గురు కోస్గి మరియు మద్దూర్ పోలీసు స్టేషన్ ల పరిదిలో వారు చేసిన దొంగతనాలను కోస్గి పోలీసు వారు చేసిన విచారణలో ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 4.7 కేజి ల వెండి ఆభరణాలు, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,50,500/- రూపాయల క్యాష్, బోర్ మోటర్లు-4, సీలింగ్ ఫ్యాన్స్: 8, వైర్ బండేల్స్:3, మేకలు మరియు పొట్టేల్లు 9, ఒక డీల్ కంపెనీ సంబందించి, సిపియు ,ఇంచ్ టివి -1, ప్రింటర్-1 స్వాదీన పరుచుకొని నిందితులను కోర్టు ముందు హాజరు పరి చి కోర్టు ఆదేశాల మేరకు వారిని జైలుకు పంపించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. 9 కేసులను ఛేదించిన పోలీసులను కోస్గి సిఐ సోమ నర్సయ్య, ఎస్సై బాల వెంకటరమణ, కానిస్టేబుల్ అంజలయ్య లను ఎస్పీ శ్రీ అభినందించి రివార్డు ఇవ్వడం జరిగింది.
జారీ చేశారు. మద్దూర్ పోలీసు స్టేషన్ ల పరిదిలో వారు చేసిన దొంగతనాలను కోస్గి పోలీసు వారు చేసిన విచారణలో ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 4.7 కేజి ల వెండి ఆభరణాలు, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,50,500/- రూపాయల క్యాష్, బోర్ మోటర్లు-4, సీలింగ్ ఫ్యాన్స్: 8, వైర్ బండేల్స్:3, మేకలు మరియు పొట్టేల్లు 9, ఒక డీల్ కంపెనీ సంబందించి, సిపియు ,ఇంచ్ టివి -1, ప్రింటర్-1 స్వాదీన పరుచుకొని నిందితులను కోర్టు ముందు హాజరు పరి చి కోర్టు ఆదేశాల మేరకు వారిని జైలుకు పంపించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. 9 కేసులను ఛేదించిన పోలీసులను కోస్గి సిఐ సోమ నర్సయ్య, ఎస్సై బాల వెంకటరమణ, కానిస్టేబుల్ అంజలయ్య లను ఎస్పీ శ్రీ అభినందించి రివార్డు ఇవ్వడం జరిగింది.
జారీ చేశారు.

## సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర, కిషన్ నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
సేవారత్న నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకుగాను కొర్ర. కిషన్ నాయక్ అందుకున్నారు. ఈనెల 25న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ బి ఎస్ ఏ, జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్.సి. ఎస్.టీ., బి.సి. మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ దేశంలోనీ 27 రాష్ట్రాలలో, ప్రపంచంలోనీ 8దేశాలలో పనిచేస్తూ ఉన్నది. అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు స్వచ్ఛందంగా సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు తెలంగాణ లోని 33 జిల్లాల నుండి సుమారుగా 200 మంది డెలిగేట్స్ ఈ కన్ఫరెన్స్ కి హాజరైనరాని తెలియజేశారు. అవార్డు అందజేసిన వారితో పాటుగా బిఎస్ ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ,దరువు ఎల్లన్న ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం. యం. గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలి

### ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :
వర్షాకాలం వ్యాధులు ముసిరే సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంటూ కనీస జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం అప్రమత్తంగాఉండాలని ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ మార్పులు సంభవించి, సీజనల్ వ్యాధులు వేగంగా ముసురు తాయని పేర్కొన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కుని,తీసుకునే ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించా లన్నారు. నివశిస్తున్న ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచు కుంటూ చుట్టుపక్కల ఎక్కడా మురుగునీరు నిల్వ ఉ%శీ%డ కుండా చూసుకోవాలని కోరారు. బాక్టీరియా, వైరస్ లు, ఫంగస్ , దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ . వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటినే తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు.

## జిల్లా పరిపాలన అధికారి దృష్టికి తీసుకొని వెళ్లాలి - సీపీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలోని కొన్ని విధ్యార్థి సంఘాలు ఈ మధ్య కాలంలో కొన్ని ప్రైవెట్ స్కూల్స్ కు, ప్రైవెయిట్ కళాశాలలకు సంబంధించి క్యాంపస్ లోకి ప్రవేశించి యాజమాన్యాలతో గొడువకు దిగి, భయభ్రాంతులకు గురి చేస్తు వారి విధులను అడ్డుకుంటున్నట్టు పోలీసుల దృష్టికి రావడం జరిగిందని, ఏదైన సమస్య ఉంటే జిల్లా పరిపాలన అధికారి దృష్టికి తీసుకొని వెళ్లాలని లేదా జిల్లా విద్యా శాఖ అధికారి దృష్టికి తీసుకొవెళ్లాలని సీపీ కల్మేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున విధ్యార్థినాయకులకు లేదా విధ్యార్థి సంఘాలకు విధ్యకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న, వారు ముందుస్తుగా జిల్లా విధ్యాశాఖ అధికారుల దృష్టికి లేదా జిల్లా పరిపాలన అధికారి దృష్టికి తీసుకొని వెళ్లాలని, సమస్య పరిష్కారానికి సామరస్యంగా కృషి చేయాలి తప్ప మీ అంతట మీరు స్కూళ్లకు లేదా కాలేజీలకు వెళ్లి దాడులు నిర్వహించినట్లయిన, బంద్ చేయించిన, యాజమాన్యాలను బయభ్రాంతులకు గురిచేసిన వారి పై చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇట్టి విషయమై నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి అధికారులకు, సర్కిల్ ఇన్ స్పెక్టర్లకు, ఎస్.హెచ్.ఓ లకు, ఎస్.ఐలకు ఆదేశాలు జారీ చేశారు.

## సంపత్ రావు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
(ఎన్ ఎస్ ఆర్ )గ్రూప్స్ సంస్థల చైర్మన్, కొటవటంచ గ్రామ వాస్తవ్యులు నాయినేని సంపత్ రావు తండ్రి కీ.శే. నాయినేని రామారావు మరణించగా వారి ఇంటికి వెళ్ళి సంపత్ రావు ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .వారి వెంట నాయకులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం



అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు పోలీస్ సిబ్బందితో కలిసి మిట్టపల్లి రెసిడెన్షియల్ స్కూల్, ఏన్సాన్ పల్లి రెసిడెన్షియల్ స్కూల్, వికాస్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది మొత్తం 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు రేపు అందజేయడం జరుగుతుంది.

## ముద్ద చర్మ వ్యాధి టీకాలు పశువులకు వేయించాలి

### పశువులకు వైరస్ సోకకుండా జాగ్రత్త తీసుకోవాలి

### పశువైద్యాధికారి శివకుమార్



అక్షరవిజేత,చారకొండ:
పశువులకు ముద్ద చర్మ వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్ తెలిపారు.మంగళవారం చారకొండ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశువులకు లంఫీ స్కిన్ వ్యాధి సోకకుండా టీకాలు వేయడం జరిగింది.మండలంలోని గ్రామాలలో 25 జూన్ నుండి 10 జూలై వరకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నారు కనుక రైతులు పశువులకు వేయించాలని అన్నారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు ముద్ద చర్మ వ్యాధి రాకుండా రైతులు టీకాలు వేయించాలని, వ్యాధి బారిన పడకుండా రైతులు జాగ్రత్త పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ షేక్ మదర్,ఓ ఎస్ శివరాం,రైతులు పాల్గొన్నారు.

## ఏం ఏ ఎల్ డి కళాశాల ఏ గ్రేడ్ సాధించుటకు అభివృద్ధికి కృషి చేస్తా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏం ఏ ఎల్ డి స్పార్క్'శూ రీసెర్చ్ ఆర్టికల్ బుక్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే






అక్షర విజేత గద్వాల జూన్ 25/గద్వాల జిల్లా
కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాల నందు కళాశాల అధ్యాపక బృందం రూపొందించిన ఏం ఏ ఎల్ డి స్పార్క్'శూ రీసెర్చ్ ఆర్టికల్ పుస్తకం ఆవిష్కర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే, అలూమ్ని ఛైర్మన్ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.
ఎమ్మెల్యే కి చేతులు మీదుగా ఏం ఏ ఎల్ డి స్పార్క్'శు రీసెర్చ్ ఆర్టికల్ పుస్తకం ను ఆవిష్కరించడం జరిగినది అనంతరం క్రీడారంగంలో నైపుణ్య సాధించి వివిధ ప్రాంతాలలో నిర్వహించిన పోటిల్లో విజేతలుగా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారుఅదేవిధంగా మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ కళాశాలలో మహిళ వెయిటింగ్ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూగద్వాల నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల కిందట అల్యూమినియం ద్వారా కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో కళాశాలలో నూతన భవనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అదేవిధంగా మహిళ జూనియర్ కళాశాల కూడాను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో ఎప్పుడు ఏ విధంగా ఎమ్మెల్యే సహకారంతో అల్యూమినియం మాక్ లో కళాశాల ఎంపిక అయిన సందర్భంలో కళాశాలను అన్ని మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మ్యాక్స్ లో బి ప్లస్ స్థానంలో సాధించుకోవడం జరిగింది కొన్ని చిన్న చిన్న లోపాల వల్ల ఏ గ్రేడ్ ను కోల్పోవడం జరిగింది. మళ్లీ త్వరలో ఈ కళాశాల ఏ గ్రేడ్ సాధించే విధంగా ఎమ్మెల్యే సహకారంతో అల్యూమినియం సభ్యుల పూర్వ విద్యార్థుల సహకారంతో ఏ గ్రేడ్ ను సాధించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే గెలిచిన వెంటనే గద్వాల ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది. గతంలో గద్వాల ప్రాంతంలో సరైన విద్యా వ్యవస్థ లేక దూర ప్రాంతాలకు వెళ్లి ఈ ప్రాంతంలోని విద్యార్థులు చదువుకునేవారు కానీ ఎమ్మెల్యే గెలిచిన వెంటనే విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాలలో, జూనియర్ కళాశాలలు గురుకుల పాఠశాలలు అదేవిధంగా పిజి సెంటర్, నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి అన్ని రకాల కోర్సులను సంబంధించిన విద్యను అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది అదేవిధంగా పోటీ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థుల కోసం కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ప్రత్యేకంగా కోచింగ్ ను అందించి వారికి సంబంధించిన మెటీరియల్ను కూడా అందించి ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఏ విధంగా భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే మన కళాశాల అభివృద్ధికి ఈ ప్రాణం గద్వాల విద్యారంగా అభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటున్నాను తెలిపారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ..
గతంలో ఎక్కడికి వెళ్లినా గద్వాల ప్రాంతాన్ని చిన్నచూపు చూసేవారు అక్షరాలతో ఆసియా ఖండంలో చిట్టచివరైనా గట్టు ప్రాంతం గద్వాలలో ఉండని హేళన చేసేవారు. దానిని ఎలాగైనా ఆ మచ్చ పోవాలని ఈ ప్రాంతంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మొదటగా ఈ ప్రాంత విద్యారంగా అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. నేను కూడా ఇదే కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఈ కళాశాలలో ప్రతి అణువు నాకు తెలుసు అనుకోకుండా మనకు అల్యూమినియం మ్యాక్స్ సంస్థ కు కళాశాల ఎంపిక కావడం జరిగింది దీనిలో మన కళాశాల వెళితే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఉన్నత స్థాయి విద్య వస్తుందని. కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగింది. విద్యార్థి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులతో ఆహ్లాదకరమైన ప్రశాంతమైన తరగతి గదిలో, ప్రాక్టికల్స్ ఫాల్స్, అన్ని రకాలుగా కళాశాలని అభివృద్ధి చేసుకోవడం జరిగింది అని తెలిపారు.
అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో గద్వాల నియోజకవర్గంలో ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలని అన్ని రకాల విద్యా వ్యవస్థలు ప్రతి ప్రాంతంలో గురుకుల పాఠశాలలు కళాశాలలో ఏర్పాటుచేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని సంకల్పంతో ఈ ప్రాంతంలో గతంలో ఉన్న వెనుకబడి ఉన్న ఆ మాటను మరిచిపోయే విధంగా మా వంతు అన్ని విధాలుగా గ్రామీణ ప్రాంతాలలో కూడా విద్యావ్యవస్థను అభివృద్ధి చేసే విధంగా మన ఊరు మనబడి అనే కార్యక్రమంలో మొదటి విడుదల కొన్ని పాఠశాలను ఎంపిక చేసుకొని వాటిలో అన్ని మౌలికలతో వసతులతో విద్యార్థులకు మెరుగైన విద్యను ఇంగ్లీష్ విద్యను అందిస్తూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఆకాంక్షిస్తూ అని పేర్కొన్నారు.
అదేవిధంగా భవిష్యత్తులో కూడా ఈ కళాశాల అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.
కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, అల్యూమినియం ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలూరు రామయ్య శెట్టి కురుమన్న, గంట రమేష్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అక్షర విజేత సిద్దిపేట
మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, పోలీస్ సిబ్బందితో కలిసి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని అవగాహన కల్పించారు. ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు రేపు అందజేయడం జరుగుతుంది.

## క్రీడా పాఠశాలలలో 4 వ తరగతిలో అడ్మిషన్ పోస్టర్ లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



అక్షర విజేత సిద్దిపేట
హకింపేట్, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలలో 4 వ తరగతిలో అడ్మిషన్ పోస్టర్ లను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నాగేందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని హకింపేట్, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ లలో గల క్రీడా పాఠశాలల్లో 4 వ తరగతిలో ప్రవేశం కోసం ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ 3 పాఠశాలల్లో బాలురకు 60 సీట్లు, బాలికలకు 60 సీట్లు మొత్తం 120 సీట్లు అందుబాటులో కలవని అన్నారు. విద్యార్థుల ఎంపిక 3 దశలలో ఉంటదని, మొదటి దశలో మండల స్థాయి ఎంపిక ఈ నెల 21 నుండి 25 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించడం జరిగిందని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రెండో దశలో ఈ నెల 29 న జిల్లా స్తాయి ఎంపిక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 8:30 గంటల నుండి జరుగుతుందని అన్నారు. వీరిలో నుండి 20 మంది బాలురు, 20 మంది బాలికలు మొత్తం 40 మంది విద్యార్థులను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి జులై 8 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు హకింపేట్ లో జరిగే రాష్ట్ర స్తాయి సెలక్షన్ టేస్ట్ కు పంపించడం జరుగుతుందని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## 28న మరికల్ సంతబజార్ వేలంపాట....

### మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి.



అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామ సంత బజార్ వేలంపాట ఈనెల 28న నిర్వహించడం జరుగుతుందని, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ తైయ్ బజార్ వేలంపాటలో పాల్గొనదడచినవారు ఉదయం పది గంటల లోపు 50,000 రూపాయలు గ్రామపంచాయతీ కార్యాలయంలో జమ చేసి రసీదు పొందగలరు,10 గంటల తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవు అని ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కొత్త భవనంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంత బజార్ వేలం పాట పాడే వ్యక్తులు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.అదెవిదంగా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
STAY CONNECTED
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద

## 394 కిలోల గంజాయిని ఇన్సులేటర్ లో డిస్ట్రయ్ కాల్చి వేయడం జరిగింది





అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 2023-2024 సంవత్సరాలలో నమోదైన 14 కేసులలో గంజాయి పట్టుకోవడం జరిగింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ ఆధ్వర్యంలో గంజాయి డిస్ట్రయ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ చైర్మన్ కమిషనర్ , కమిటీ మెంబర్లు అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి జి. మధు.ఆధ్వర్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 14 కేసులలో ఉన్న గంజాయిని అందాజా 349 కిలోల గంజాయిని ఈరోజు చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ శివారులో ఉన్న ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వేస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్లోఇన్సులేటర్ లో డిస్ట్రయ్ కాల్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై జిల్లాలో ప్రత్యేక టీమ్స్ తో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరియు ప్రత్యేక డాగ్స్ తో బ్లాక్ స్పాట్స్ వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే కుటుంబాలు మరియు జీవితాలు నాశనం అవుతాయని తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు ఏం చేస్తున్నారో ఒక కన్నేసి పెట్టాలని సూచించారు. ఆన్లైన్లో ఇంటికి ఏవైనా పార్సల్స్ వస్తే తల్లిదండ్రులు వాటిపై నిఘా ఉంచాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసిపి మధు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఉపేందర్, శ్రీను, విద్యాసాగర్, శ్రీను,రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్ చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, ఎస్ఐలు భాస్కర్ రెడ్డి, మహేష్, తిరుపతి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పైరవీలు జరగడం లేదు - సీపీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
ఇటీవల కొన్ని దినపత్రికలలో అధికారుల బధిలీల కోసం పైరావీలు జరుగుతున్నాయని ప్రచూరించడం జరిగిందని, పత్రికల్లో ప్రచూరించిన విధంగా ఎక్కడ కూడా పైరవీలు జరుగడం లేదని సీపీ కల్మేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన బదిలీలు పూర్తిస్థాయి పారదర్శకంగా జరిగాయని, మెరిట్ ఆధారంగా మాత్రమే బదిలీలు జరిగాయని అన్నారు. పత్రికలు ఎదో ఉహించుకొని వ్రాయడం పద్దతి కాదని ఏవరు కూడా పైరావీలు చేయడం లేదని, ఏవరు కూడా ఏవరిని తమ పోస్టింగ్ల కోసం కలవడం లేదని అన్నారు.

## మోడల్ స్కూల్ 7-10 తరగతి ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 7, 8 తరగతిలో ప్రవేశానికి సంబంధించిన 2వ ఎంపిక జాబితా, 9, 10 తరగతుల మొదటి ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మంగళవారం తెలిపారు. 7వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతిలో 7సీట్లు, 9వ తరగతిలో 3 సీట్లు, 10వ తరగతిలో 1 సీట్లను విడుదల చేసదామన్నారు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28వ తేదీలోగా ధృవ పత్రాల పరిశీలనకు హాజరై ప్రవేశం పొందాలని సూచించారు

## భీమవరం పలు సేవా కార్యక్రమాలతో కనుమూరి బాపిరాజు పుట్టినరోజు వేడుకలు.... కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్...

అక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో ఘనం గా కనుమూరి బాపిరాజు పుట్టి న రోజు వేడుకలు నిర్వహించా రు ముందుగా అంకెం సీతా రామ్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం లో కేకు కట్టింగ్ చేశారు అనంతరం పేదలకు వృద్ధులకు మామిడి పండ్లు పంపిణీ చేశారు సీతారామ్ మాట్లాడు తూ మా గురువు కనుమూరి బాపిరాజు ఎమ్మెల్యే గా ప్రస్థానం స్టార్ట్ చేసి ఆరోజు ఇందిరా గాంధీ తోటి స్టార్ట్ అయ్యి ఈ రోజున రాహుల్ గాంధీ నీ ప్రధానిగా చూడాలని ఆశ మా కనుమూరు బాపిరాజు భారతదేశ రాజకీయాల్లోనే బాపిరాజు అంటే తెలియని వారు ఎవరు లేరు మాజీ మంత్రిగా మాజీ మంత్రిగా చేశారు నర్సాపురం పార్లమెంట్ సభ్యులుగా చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా పని చేశారు మన జిల్లాలో ఉన్న ఎంతో మంది పేదలకు అండగా నిలిచారు పార్టీలకు అతీతంగా బాపి రాజు ని ప్రజలు ఎక్కు వగా ఇష్టపడతారు ఆ రోజుల్లో కృష్ణా జిల్లాకి పశ్చిమ గోదావరి జిల్లా కి ఉప్పుటేరు వంతెన నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారు మన జిల్లాలో రైల్వే డబల్ లైన్లు రావడానికి కారణం మన బాపిరాజు నర్సాపురం పార్లమెంట్లో అభివృద్ధికి కృషి చేసిన ఘనత మన కను మూరు బాపిరాజు భీమవ రంలో పాస్ పోర్ట్ కార్యాలయం తీసుకు వచ్చిన ఘనత బాపి రాజు ఇలాంటివి ఎన్నో మంచి పనులు చేసిన ఘనత కనుమూరు బాపిరాజు ఆయన పుట్టినరోజులు వేడుకల్లో పాల్గొనడం అదృ ష్టంగా భావిస్తున్నాను మా భీమవరం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున జన్మదినం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు న్నాను ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ అధ్యక్షులు సోము. నాగ కేశవ్ బాబు కాంగ్రెస్ నాయకులు, బోనం. రవి కుమార్ , ఎ. వి. రామరాజు ,కొల్లి .సత్య శ్రీనివాస్, ఎస్. దేవ కుమార్ ఎం .డి రమేష్ , గనిశెట్టి .కృష్ణ మోహన్, అంకోలు .నవీన్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీని విమర్శించేస్తాయి బిఆర్ఎస్ పార్టీ లేదని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు



అక్షర విజేత సిద్దిపేట
కాంగ్రెస్ పార్టీనీ నాయకులను కానీ విమర్శించేస్తాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీ లను అమలు చేసి చూపించామని అన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీమెరకు 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేసి చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇచ్చిన మాటకు కట్టుబడి రాజీనామా చేయాలని అన్నారు. లేకుంటే మీరు చేస్తున్న డ్రామాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని వారే మళ్ళీ మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. సూడ లో అక్రమాలు జరుగుతున్నాయని తమకు సమాచారం వస్తె భాధ్యతగా తీసుకొని వెళ్ళి అడ్డుకోవడం జరిగిందని అన్నారు. 10 ఏళ్లలో బతుకమ్మ చీరలను అమ్ముకున్న నీచమైన సంస్కృతి బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని అన్నారు. పైగా సుడపై తమకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాట్లాడం సిగ్గుచేటని అన్నారు. నిన్న మొన్న కొత్తగా పదవులు రావడంతో ఏం మాట్లాడాలో అర్థం కాక మాట్లాడుతున్నారని వారి మాటల్ని చూసి ప్రజలు యూత్ నవ్వుకుంటున్నారని అన్నారు. 10 ఏళ్లు సిద్ధిపేటలో జరిగిన అవినీతి భూ కబ్జాలపై దమ్ముంటే బిఆర్ఎస్ నాయకులు చర్చలకు రావాలని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దేశాన్ని రాష్ట్రాన్ని ఎన్నో ఏళ్లు పాలించిన చరిత్ర ఉందని అధికారం కోసం ఏనాడు మేము అమలుకాని హామీలు ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో పాల సాయిరాంకు మతి భ్రమించిందని అందుకే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరి మధు. సిద్ధిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాయాజుద్దీన్ ఎన్ఎస్యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్. నజ్జు అనిల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నిబ్బందనలు పాటించని ప్రవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘాల నాయకులు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని ఈ రోజు ప్రజా సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 51 ప్రవేట్ ఆసుపత్రులలో చాలా ఆసుపత్రులు నిబ్బందనాలు పాటించడం లేదు చిన్న జలుబు చేసి ఆసుపత్రికి వెళ్తే టెస్టుల పేరుతో వేల రూపాయలు దంటుకుంటున్నారని తీరా చూస్తే టెస్టులలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండటం లేదని అన్నారు అంతే కాకుండా జిల్లాలో చాలా ప్రవేట్ ఆసుపత్రులలో ఆసుపత్రి బోర్డుల పై పేర్లు అన్న డాక్టర్లు వేరు లోపల వైద్యం చేసే డాక్టర్లు వేరు అసలు వాళ్ళు ఎంబిబీస్ డాక్టర్ల రేక ఆర్ ఎంపీ డాక్టర్ల అని అనుమానం కలుగుతోందని అన్నారు రెండు రోజుల కింద జిల్లా కేంద్రంలో శ్రీ సాయి ఆసుపత్రిలో జంకాపూర్ కు చెందిన 5 సంవత్సరాల అమ్మయి వైద్యం వికటించి మరణించడం జరిగిందని ఇలాంటి సంఘటనలు ఇవేమీ కొత్త కాదని తరచూ జరుగుతున్నాయని అన్నారు 2 నెలల క్రితం కా గజ్ నగర్ లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో గర్భిణీ కూడా వైదుల నిర్లక్షం తో మరణించిందని అన్నారు డి ఎం హెచ్ ఓ కూడా ప్రవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని ఏదో సంఘటన జరిగినప్పుడే నామమాత్రపు తనిఖీలు చేయడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని అన్నారు వెంటనే జిల్లాలో ఒక ప్రత్యేక తనికి బృదనీ ఏర్పాటు చేసి ప్రవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఫ్ ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తిక్. కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ డివైఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు నిఖిల్.జిల్లా సహాయ కార్యదర్శి వడ్లురి.శ్రీకాంత్.జిల్లా నాయకులు జాడి .తిరుపతి ఉన్నారు

## ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆస్పత్రిని డాక్టర్లని ఆదేశించారు.



అక్షర విజేత సిద్దిపేట
మంగళవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని అన్ని వైద్యవిబాగాల రూములను, సంభంధిత వైద్యసంభందిత వైద్యపరికరాలను పరిశీలించి వాటిపనితీరును తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్యాసేవలపై ఆరాతీయగా డాక్టర్స్ టైంకు వచ్చి చూస్తున్నారని, అవుసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారని రోగులు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు ఉచితంగా పేద ప్రజలకు అందిస్తున్నందున ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రజలు ఈ ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రసూతి వార్డ్ ని పరిశీలించి రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నారని, వాటిలో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకొని సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. లేబర్ రూములో ప్రసవాలు చేయడానికి స్పెషల్ బర్త్ చైర్ కావాలని వైద్యులు కోరగా ఏర్పాటు చేస్తానని కలెక్టర్ అన్నారు. టాయిలెట్స్ ను పరిశీలించి ఆస్పత్రిలో ఎంతమంది సానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారని అడిగి ఆస్పత్రిలో వైద్యంతో పాటు సానిటేషన్ కూడా చాలా ముఖ్యమని సానిటేషన్ కార్యక్రమాలు రెగ్యులర్ గా నిర్వహించి ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ నిర్వాహకులను ఆదేశించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హాబ్ ను పరిశీలించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఇందులో అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నందున నిర్ణీత సమయంలోగా రక్తపరీక్షలు నిర్వహించి ఫలితాలను అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ కౌంటర్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చెయ్యాలి. రోగుల సహాయకుల విశ్రాంతి గది పరిసరాలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి. విదుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని విభాగాల్లో డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బంది ఆసుపత్రిలో మీ విధులు సక్రమంగా నిర్వహించాలని రోగులకు అందించే వైద్య సేవల కోరకు ఎలాంటి సదుపాయాలైన కల్పిస్తానని ఏ ఓక్క రోగికి సైతం ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలని డాక్టర్స్ మరియు ఆసుపత్ర సూపరింటిండెంట్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్ కూమార్, ఆర్ ఎం.సదానందం, ఆయా విభాగాల డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ బోనాల పండుగ వేడుకలు.





అక్షర విజేత:మరికల్/ధన్వాడబీ
మరికల్ :నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని కన్మనూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవత బోనాల పండుగ వేడుకలు కన్నుల పండుగ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామంలో భక్తులు గ్రామస్తులు భారీ సంఖ్యలో,తాళమేళలతొ బోనాలు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం అమ్మవారికి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్మనూరు గ్రామస్తులు యువకులు, మహిళలు, పెద్దలు, పిల్లలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

విజేత
బుధవారం జూన్ 26,2024






## సేవారత్న జాతీయ అవార్డును అందుకున్న ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కొత్తబాయి గ్రామానికి చెందిన ఏరుకొండ రాము జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్లింగంపల్లి దొడ్డి కొమరయ్య హాల్లో నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా వెస్ట్రన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము సేవరత్న జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు గత 10 సంవత్సరాలుగా వైద్య రంగంలో కరోనా సమయంలో సేవలో భాగంగా మందులు నిత్యవసర సరుకులు బ్లడ్ డొనేట్ క్యాంపులో చేసినందుకు గాను సామాజిక సేవ చేసినందుకు గాని అవార్డును గుర్తించి అందించారు. అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు .బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఏరుకొండ రాము మాట్లాడుతూ నేను మరింత ఉత్సాహంతో సమాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేస్తానని తెలిపారు.

## మోడల్ స్కూల్ 7-10 తరగతి ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురం భీం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 7, 8 తరగతిలో ప్రవేశానికి సంబంధించిన 2వ ఎంపిక జాబితా, 9, 10 తరగతుల మొదటి ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మంగళవారం తెలిపారు. 7వ తరగతిలో 6 సీట్లు, 8వ తరగతిలో 7సీట్లు, 9వ తరగతిలో 3 సీట్లు, 10వ తరగతిలో 1 సీట్లను విడుదల చేసదామన్నారు ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28వ తేదీలోగా ధృవ పత్రాల పరిశీలనకు హాజరై ప్రవేశం పొందాలని సూచించారు

## నవాబుపేట జడ్పీ హైస్కూల్ సందర్శించిన జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు



అక్షర విజేత:చిగురుమామిడి:
చిగురుమామిడి మండలంలోని నవాబుపేట జెడ్పీ హైస్కూల్ ను మంగళవారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యా బోధన, సదుపాయాలు ఎలా అందుతున్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి స్కూలుకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. పిల్లలకు మెరుగైన విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారు నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన వ్యక్తులపై ఎమ్మెల్యే గండ్ర కన్నెర్ర

**-నెల రోజుల్లో వసూలు చేసిన డబ్బులను బాధితులకు అప్పగించాలి**

**-లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు**

**-మీడియా సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి డబ్బులు వసూలు చేసిన వ్యక్తులపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కన్నెర్ర చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నమ్మబలికి అమాయకపు ప్రజల వద్ద డబ్బులు వసూలు చేసిన బ్రోకర్లు వెంటనే నెలరోజుల లోగా బాధితులకు తిరిగి ఇవ్వాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఉద్యోగాల పేరుతో ఒక బ్రోకర్ అమాయకపు ప్రజల వద్ద లక్షలాది రూపాయలను వసూలు చేసినట్లు సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానల్స్ ల్లో, వివిధ పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి అమాయకపు ప్రజల వద్ద వసూలు చేసిన డబ్బులను తిరిగి ఇవ్వాలని, లేనిపక్షంలో కఠినమైన చర్యలు తప్పమన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజలతో మమేకమై..పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానన్నారు. గత వర్షాకాలంలో అకాల వర్షాలతో గండ్లు పడే తెగిన 124 చెరువులను రూ.51 కోట్లతో మరమ్మత్తులు చేపట్టామని, మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించానని, అనుమతులు రాగానే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల సౌకర్యాల కోసం రూ.140 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. బాగిర్తిపేట అర్చి నుండి కొడవటంచ రోడ్డుకు రూ.35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులను చేపడతామన్నారు. శాయంపేట, మొగుళ్లపల్లి మండలాలకు మండలానికి ఒక అంబులెన్స్ ను అందించడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ స్కూల్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని..ఆగస్టు 15 లోపు నియోజకవర్గంలోని రైతులందరికీ 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామన్నారు. అలాగే రైతులు సకాలంలో పంటలు వేసుకొని ప్రభుత్వానికి సహకరించాలన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.30 కోట్లను కేటాయించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్ కోసం కేంద్ర మంత్రి గడ్కారికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డితో ప్రతిపాదనలు పంపించామన్నారు. త్వరలోనే ఆ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో మొదటి దశలో ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత లేని వారిని తొలగించి..తిరిగి అట్టి ఇండ్లను అర్హులైన నిరుపేద ప్రజలకు కేటాయించేందుకు చర్యలు చేపడతామన్నారు. వారం రోజుల్లో మరో 430 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు అందిస్తామన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మారానని..కొందరు పనిగట్టుకుని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, అది సరికాదన్నారు. నేను పాలకొన్ని కాదు సేవకునిగా పనిచేస్తానన్నారు. జిల్లాలోని ఐటీ మినిస్టర్ దుదిల్ల శ్రీధర్ బాబుతో మాట్లాడి భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో 100 ఎకరాలు కేటాయించి ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం తీసుకొస్తామన్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభించిన రూ.160 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు పెండింగ్ లో ఉన్న రూ.40 కోట్ల బిల్లులను అందించామన్నారు. రూ.5 కోట్లతో టేకుమట్ల-రాఘవరెడ్డి పేట బ్రిడ్జి మరమత్తు పనులను జూలై 10 కల్లా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇవే కాకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రూ.40 లక్షల రూపాయల వరకు వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులను ఇచ్చామని, రాబోయే రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు దృష్టి సాధిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

## ఎంపీ గా అరవింద్ ప్రమాణ స్వీకారం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడుగా మంగళవారం లోక్ సభలో ప్రోటెంప్ట్ స్పీకర్, ధర్మపురి అరవింద్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో ఎంపీ అరవింద్ రెండవ సారి పార్లమెంట్ సభ్యుడుగా నిజామాబాద్ నుంచి గెలుపుందినట్లయింది.

## ప్రజా అవసరాలకై రవాణా ఏర్పాట్లు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు బస్ సర్వీస్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ ఆర్టీసి డిఎం విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆసిఫాబాద్ నుండి కన్నర్గాం మీదుగా నందుపాకు బస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు ప్రజలు ప్రైవేటు వాహనాలలో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు

## దోషులను శిక్షించాలని ప్లకార్డ్స్ తో నిరసన తెలిపిన ఆదివాసీలు

**చెంచు మహిళ పైన జరిగిన పాశవిక దాడిని ఖండించిన ఇప్పగూడెం ఆదివాసీలు**

**ఆదివాసీ మహిళ పైన జరిగిన దాడికి ప్రభుత్వం బాధ్యత వహించాలి**




అక్షర విజేత వాజే డు
ములుగు జిల్లా వాజేడు మండలలో దేశంలో ఆదివాసీల పైన దాడులు నిత్యం కృత్యం అవుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ఆరోపించారు. మంగళవారం ఇప్పగూడెం ఆదివాసీలు ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ తో నిరసన తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం, మొలచింతల గ్రామం లోని చెంచు మహిళ ఈశ్వరమ్మ పైన ఇటీవల అత్యంత పాశవిక ఘటన చోటు చేసుకుంది. ఈశ్వరమ్మ పైన జరిగిన దాడి యావత్తు ఆదివాసీ సమాజం పైన జరిగిన డాడీగా నాగరాజు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఆదివాసీల పైన అనేకం చోటు చేస్కుంటున్నా దోషుల పైన ఎటువంటి చర్యలు లేవన్నారు. ఈశ్వరమ్మ పైన జరిగిన దాడి అమానవీయమైనది అన్నారు. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే దుస్థితి ఈ రాష్ట్రం లో దాపరించ్చిందని అన్నారు. పది రోజుల పాటు చెంచు మహిళను అత్యంత పాశవికంగా హింసించారని అన్నారు.మార్మాంగాల్లో, కంట్లో కారం కొట్టి ఆమెను చిత్ర హింసలకు గురి చేసారన్నారు. పోలీషులు అసలైన దోషులను కొంతమంది ని వదిలేశారని తెలిపారు. జరిగింది ఆదివాసీ మహిళ పైన కాబట్టి ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. రాష్ట్రం లో ఆదివాసీలకు కనీస రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ పైన జరిగిన దాడికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అన్నారు.కోర్స. వెంకన్న, పర్షిక. సుజాత, పద్దం. పెంటమ్మ, కచ్చలపు. లక్ష్మి, యర్మ. జోగారావు, తాటి. పవన్,కారం.రాఘవి... గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



అక్షర విజేత, వడ్డేపల్లి ప్రతినిధి:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని బుడమర్సు గ్రామంలో కుర్వ కిష్టన్న (68) అనే రైతు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.సోమవారం రోజు రైతు తన పొలంలో వ్యవసాయ పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోనుకావడం వల్ల కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించడం జరిగింది.కేసు నమోదుచేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అప్పగించడం జరిగింది.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

## 30న బనగానపల్లి మండల సర్వసభ్య సమావేశం



అక్షర విజేత బనగానపల్లె, నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఈ నెల 30వ తేదీన సర్వసభ్య సమావేశం జరుగునని బనగానపల్లి ఎంపీడీవో నాగరాజు తెలియజేశారు. ఈ సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ ఆధ్వర్యంలో జరుగునని ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు గ్రామ సర్పంచులు ఐసీడీసీలు. మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలని తెలియజేశారు.

## నగరంలో దారుణ హత్య



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ధర్మపూరి హిల్స్ లో ఓ వ్యక్తి దారణ హత్యకు గురైన సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరల్లోకి వెళ్లితే ఆరవ టౌన్ పరధిలోని ధర్మపూరి హిల్స్ ప్రాంతంలోని రంజానీ బాబా దర్గా ప్రాంతంలో ముజవర్ షేక్ హసన్ (65) వ్యక్తిని అత దారుణంగా హత్య చేశారు. కత్తులతో పొడిచి, గొంతు కోయడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఘటన స్థలాన్ని నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్, స్థానిక పోలీసులు సందర్శించారు. దర్గా నిర్వహణ విషయంలో వచ్చే డబ్బుల పంచాయితీ హత్యకు కారణమని అనుమానిస్తున్నారు. హసన్ అక్కడ దర్గా బాగోగులు తీసుకోవడంతో పాటు, ప్రజలకు ఏమైనా ఇబ్బంది కలిగితే తాయెత్తులు కట్టేవాడని తెలిసింది. డబ్బుల విషయంలో గోడవలు జరిగి హత్య జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ను మర్యాద పూర్వకంగా కలిసిన.జెడ్పి చైర్ పర్సన్, గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య...




అక్షర విజేత గద్వాల జూన్ 25/జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన విచ్చేసిన ఎస్పీ తోట శ్రీనివాస రావు ను తన కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూష్పగుచ్చాం ఇచ్చి సత్కరించారు..అనంతరం ఎస్పీ తో జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సుదీర్ఘ చర్చ జరిపి, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని,గ్రామీణ ప్రాంత ప్రజలకు మండల పోలీసు స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలిసింగ్ వ్యవస్థను ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలని కోరారు... ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని ఎస్పీ కి జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ తెలిపారు... వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గట్టు కృష్ణమూర్తి,మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి, ఇసాక్, నల్లారెడ్డి, మల శ్రీనివాసులు,జాంపల్లి వెంకటేశ్వర రెడ్డి, కౌన్సిలర్లు నరహరి గౌడ్, శ్రీనివాసులు, పులిపాటి వెంకటేష్,డిటిడిసి నర్సింహులు,తుమ్మల నర్సింహులు, భాస్కర్ యాదవ్,అల్వాల రాజశేఖర్ రెడ్డి,పెదొడ్డి రామకృష్ణ,జమ్మిచేడు ఆనంద్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, శేషంపల్లి నర్సింహులు, కొటేష్,రంజిత్ కుమార్,పూడూర్ కృష్ణ, మున్నెప్ప,డి.ఆర్.శ్రీధర్, సత్యనారాయణ, ఆనంద్ గౌడ్,కొత్త గణేష్, సద్దనోంపల్లి గోపాల్, రాఘపతి రెడ్డి,గోవింద్,మోహన్ యాదవ్, బంగీ నవీన్, తదితరులు ఉన్నారు

## బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం అంగన్వాడీల బలోపేతం, పిల్లలకు యూనిఫాంల తయారీ, త్రాగునీరు సరఫరా , టాయిలెట్ల నిర్మాణం లతో పాటు దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ ల సమస్యల పరిష్కారం పై మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జిల్లా కలెక్టర్ కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 1107 అంగన్వాడి కేంద్రాల్లో ఇప్పటికే మంజూరైన వివిధ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి భవనాలకు మరమ్మత్తులు, టాయిలెట్ల నిర్మాణం, తాగునీరు సౌకర్యం ఉండే విధంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బలహీనంగా, ఎదుగుదల, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు, అంగన్వాడీలలో బాలామృతాన్ని కచ్చితంగా అందించాలని తెలిపారు. సదరం క్యాంప్ ల ద్వారా అర్హులైన దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యేలా, అదేవిధంగా జిల్లాలో వీరికి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో రిజర్వేషన్ ప్రాతిపదికన అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న బాల సదనం, శిశు గృహాలను త్వరలో సందర్శిస్తానని ఆయన తెలిపారు. వయోవృద్ధుల ఖర్చుల నిర్వాహణ కు సంబంధించిన దరఖాస్తుల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులు సూచించారు. ట్రాన్స్ జెండర్లకు సంబంధించిన గుర్తింపు కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి వెంకటేశ్వరమ్మ, ఎఫ్ ఆర్ ఓ వెంకటేష్, సఖీ కేంద్రం అధికారి యశోద, బాలల పరిరక్షణ అధికారి ఆంజనేయులు, శిశు గృహ మేనేజర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## సమీక్షా సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి





అక్షరవిజేత, శ్రీశైలం : శ్రీశైల క్షేత్ర అభివృద్ధి గురించి శాసనసభ్యులు బుడ్డా. రాజశేఖర్ రెడ్డి,పరిపాలన కార్యాలయ భవనంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.శ్రీశైలక్షేత్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి ఉందని, తదనుగుణంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఉభయ తెలుగురాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలాల నుండి కూడా భక్తులు అధికసంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించడం జరుగుతోందన్నారు. భక్తులరద్దీకి అనుగుణంగా క్షేత్రంలో మౌలికసదుపాయాల కల్పన పట్ల ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా భక్తులు క్యూ లైన్లలో అధిక సమయం వేచిఉండకుండా సులభతరంగా మరియు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా దేవస్థాన అతిథిగృహాలు, వసతిగదులలోని సదుపాయాలను మరింతగా మెరుగుపరచాలన్నారు.వారాంతపు సెలవురోజులలో, రద్దీరోజులలో క్షేత్రపరిధిలో ట్రాఫిక్ యిబ్బందులు ఏర్పడుతున్నాయని చెబుతూ, తగు ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు.రాబోయే యాభైసంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని బృహత్తర ప్రణాళిక ఉండాలన్నారు. బృహత్తర ప్రణాళికను కూలంకుషంగా అధ్యయనం చేసి తగుచర్యలు చేపడతామన్నారు.అందరూ అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, భక్తులకు సేవలు అందించాలన్నారు. అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో క్షేత్రాభివృద్ధికి పాటుపడాలన్నారు.క్షేత్రాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. క్షేత్ర పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు.సమావేశంలో ముందుగా కార్యనిర్వాహణాధికారి డి. పెద్దిరాజు మాట్లాడుతూ. దేవస్థాన కార్యకలాపాలను వివరించారు. సాధారణ రోజులు, వారాంతపు రోజులు, పర్వదినాలలో భక్తులరద్దీ, భక్తులకు కల్పించబడుతున్న వసతి, దర్శన ఏర్పాట్లు మొదలైన అంశాలను శాసనసభ్యులవారికి వివరించారు.ఈ సమావేశం అనంతరం శాసనసభ్యులు అన్నప్రసాదాల వితరణను పరిశీలించారు. అన్నప్రసాద వితరణ భవనంలోనే అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారివారు డి. పెద్దిరాజు, ఉపకార్యనిర్వాహణాధికారిణి, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అన్నీ విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన లీడ్ డిస్ట్రిక్ట్ మెనెజర్ గా బాధ్యతలు స్వీకరించిన బి.హరిబాబు



అక్షర విజేత సిద్దిపేట

నూతన లీడ్ డిస్ట్రిక్ట్ మెనెజర్ గా బాద్యతలు స్వీకరించిన బి. హరిబాబు అనంతరం సమీకృత జిల్లా కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి కలిసి మొక్కను అందజేశారు. ఇదివరకు దుద్దెడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేసిన హరిబాబు ఎల్డిఎం పదోన్నతి పొందారు. ఇదివరకు పనిచేసిన ఎల్ డి ఎం సత్యజిత్ వేరొక ప్రాంతానికి బదిలీపై వెళ్లడం జరిగిందని తెలిపారు.వీరి వెంట ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వికాస్ ఉన్నారు.

## బొల్లి అంటూవ్యాధి కాదు




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : బొల్లి అంటూవ్యాది కాదని, బొల్లి రావడానికి అనేక కారణాలు ఉంటాయని, సరియైన సమయంలో ఈ వ్యాధిని గుర్తించి, సరియైన చికిత్సను అందిస్తే నివారణ చాలా సులభమని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ బొల్లి దినోత్సవం సందర్భంగా డెర్మటాలజీ విభాగం జిజిహెచ్ లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ సూపరింటెండెంట్, డెర్మటాలజీ విభాగాధిపతి డాక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ బొల్లి అనే చర్మవ్యాధి ప్రపంచవ్యాప్తంగా 1-2 శాతం ఉన్నదని, ఈ రుగ్మత ఒకరి నుంచి ఒకరికి సంక్రమించే అంటూవ్యాధి కాదని, బొల్లి రావడానికి అనేక కారణాలు ఉంటాయని, సరియైన సమయంలో ఈ వ్యాధిని గుర్తించి సరియైనచికిత్సను అందిస్తే ఈ వ్యాది నివారణ చాలా సులభం అని తెలిపారు. ప్రజలు బొల్లిపైన సరియైన అవగాహన పెంచుకొని, మీ పరిసర ప్రాంతాలలో ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ఆసుపత్రిలో 2వ అంతస్తులో దేర్మటాలజీ విభాగంలో దీనికి చికిత్సను అందిస్తున్నారని, సరైన మందులను వాడి బొల్లిని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరాక్షి, డాక్టర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే.డా.దాసరి నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి.



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం వైస్ ఎంపీపీ విద్యాసాగర్ రెడ్డి బావ కీ.శే డా.దాసరి నారాయణ రెడ్డి ఇటీవల మరణించగా హన్మకొండలోని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ... వారి వెంట వైస్ ఎంపీపీ విద్యాసాగర్ రెడ్డి , చిట్యాల మండల %గ్రాజూ% చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

# వానాకాలం పంటల సాగుపై అవగాహన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు



అక్షర విజేత.రామయంపేట

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈరోజు వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు అందులో భాగంగా ప్రధమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడడం జరిగింది అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈరోజు రామాయంపేట రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ హరిప్రసాద్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సతీష్ మరియు రామాయంపేట వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది అనంతరం రైతులకు ఈ వాడాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు: ప్రత్తిపాటి

### మున్సిపల్ కమిషనర్, పలు శాఖల అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష

అక్షర విజేత చిలకలూరిపేట

సాధ్యమైనంత త్వరలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్రప్రభుత్వ పథకాలనూ సమన్వయం చేసుకుని ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా రక్షిత మంచినీరు సరఫరా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం చిలకలూరిపేట పట్టణం మున్సిపల్ కమిషనర్, పలువురు ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమీక్షించారు. పల్నాడు జిల్లా పంచాయతీరాజ్ ఈఈ, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ(పీఐయూ), ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పెండింగ్ పనులపై ఆరా తీసిన ప్రత్తిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయని.. వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్న హామీకి అనుగుణంగా ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు సూచనలు చేశారు. ప్రతి కుళాయి నుంచి స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. పాడైపోయిన, పాతబడిన మంచి నీటిపైప్‌లైన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పగుళ్లు, అపరిశుభ్ర వాతావరణం ఉన్న ప్రదేశాల నుంచి వచ్చే పైపులైన్ల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ గ్రామాల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారనీ చెప్పాపు ప్రత్తిపాటి. అనంతరం నియోజకవర్గంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పోతవరం, నాదెండ్ల కస్తూర్బా గాంధీ విద్యాలయాల వసతిగృహాల సిబ్బంది ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

# జె అన్నవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నట్టా?? ఉంటే వైద్యులు ఎక్కడ???




అక్షర విజేత, ప్రత్తిపాడు

ప్రతినిధి:ఏలేశ్వరం మండలంలోని జే అన్నవరం గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉన్నట్టా?? ఉంటే వైద్యులు విధులు ఎక్కడ నిర్వహిస్తున్నారు. ఈపీఎస్సీకి ఇద్దరు డాక్టర్లు ఉన్నారు. వారు ఎక్కడు న్నారు అనేది 1000 డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. వైకాపా ప్రభుత్వంలో ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ చేతుల మీదుగా రెండు సంవత్సరాల క్రితం ఈ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఏలేశ్వరం మండలానికి ఒక గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూర అయింది. అయితే ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్ మండలంలోని జె అన్నవరం గ్రామానికి మంజూరు అయింది. దానికి సంబంధించి స్థలము, రూ రెండు కోట్ల 80 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఇవన్నీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి. ప్రస్తుతానికి అద్దె భవనంలో ఎం ఎల్ హెచ్ పి ఏఎన్ఎంలు ఆధ్వర్యంలో రోగులకు సేవలు అందిస్తున్నారు. కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఇద్దరు వైద్యుల్లో ఒకరు మెయిల్ డాక్టర్ కాగా మరొకరు మహిళ వైద్యులు తమ విధులను నిర్వహించాల్సి ఉంది. అయితే ఒకరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన రోజు మరొకరు 104 వాహనంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో ఉండాల్సి ఉంది. కానీ ఇక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఒక మగ వైద్యుడు మాత్రమే తమ సేవలను అటు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో అందిస్తుండగా ఇటు అనగా మర్నాడు హెల్త్ సెంటర్లో తన సేవలను కొనసాగిస్తున్నారు. మహిళ వైద్యురాలు మాత్రం విధులకు డుమ్మా కొట్టారు. ఆరోగ్య కేంద్రానికి మంజూరైన స్థలం ఏమైంది, భవన నిర్మాణానికై రూ 2 కోట్ల 80 లక్షలు మంజూరైన నిధులు ఏమయ్యాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రం మంజూరైన నుండి సేవలందిస్తున్నారు. ఈ భవనానికి నెల నెల వేలాది రూపాయలు అద్దె రూపంలో ప్రభుత్వ ఖజానా నుండి చెలింపు జరుగుతున్నాయి. ప్రభుత్వం నుండి లక్షలాది రూపాయలు జీతాల రూపంలో తీసుకుంటున్న వారికి సొంత పనులే ముఖ్యం. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందించాలని దృక్పథంతో 104 వాహనంలో ఫ్యామిలీ ఫిజీషియన్ అనే కాన్సెప్ట్ తో ప్రారంభించారు. కానీ జె అన్నవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ కు మాత్రం 104 వాహనం మహిళ వైద్యాధికారి అందుబాటులో ఉన్న దాఖలాలు ఆమడ దూరంలో కనబడటం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేక రోగులు ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు రావాల్సి వస్తుంది. ఏలేశ్వరం గ్రామీణ ప్రాంతంలో ప్రజలు కు, గర్భిణీ స్త్రీ లుకు సేవలు అందించుటలేదు.మొత్తం ఏలేశ్వరం రూరల్ కు సంబందించిన 15 సచివాలయం లు ఉన్నాయి. వీరు అందరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పైన ఆధార పడాల్సి వస్తుంది.కాబట్టి ప్రభుత్వం వారు, పై అధికారులు దీనిపై వెంటనే స్పందించి ఏలేశ్వరం గ్రామీణ ప్రాంత ప్రజలు కు ఆరోగ్యం ను అందించేలా చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుకుంటున్నారు .ఇప్పుడు వాంతులు, విరోచనాలు సీజన్ మరియు డెంగీ, మలేరియా ప్రభలే కాలం కాబట్టి వెంటనే ఏలేశ్వరం మండలం ప్రజలు ను కాపాడాలి.

# అపరిస్కృతంగావున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

**- విద్యాశాఖ మంత్రి ని నియమించాలి**

**- పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్.**




అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్ యూ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలుగా వస్తున్న విద్యారంగం మీద దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. దీంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం నాడు కులానికి ఒక గురుకులాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించారని ఇది సరైన నిర్ణయం కాదని అన్ని కులాలకు కలిపి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా కామన్ విద్యా విధానాన్ని పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.వేరువేరు కులాలకు పాఠశాలలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సమానత్వ భావన రాదన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం ఏర్పరిచిన గురుకులాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని కనీసం మౌలిక సదుపాయాలు లేక కునా రిల్లు తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్స్, వాచ్మెన్స్ లేరన్నారు. టీచర్ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజ్ రియాంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి హాస్టల్స్ కు పక్కాభవనాలు నిర్మించాలన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, పాలేరు జేఎన్జీయూ కాలేజీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ క్రాంతి, జి మస్తాన్,సాగర్ రామకృష్ణ, శ్రీకాంత్,సంపత్,కిరణ్,ఉమేష్,గోపి,భాను పాల్గొన్నారు.

# గోలేటి సోనాపూర్ భూమి సమస్యను పరిష్కరించాలని రెబ్బెన తహసిల్దార్ జ్యోత్స్న. తిర్యాని ఫారెస్ట్ ఎఫ్ ఆర్ ఓ రేంజర్ శ్రీనివాస్ వినతి పత్రం ఇచ్చిన గోలేటి రైతులు






అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

రెబ్బెన మండలం గోలెటి.

సోనాపూర్ భూమి సమస్యను పరిష్కరించాలని రెబ్బెన తహసిల్దార్ జోత్స్న తిర్యాని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ లో గత 40 సంవత్సరాలనుండి ఎస్టీలు ఎస్సి. బిసిలు ప్రభుత్వ భూమి. వ్యవసాయం చేసి దానిపై వచ్చిన పంటతో కుటుంబ పోషణ గా జీవనోపాధికి 40 కుటుంబాలు సాగు చేస్తున్నారు గత ఆరు నెలల క్రితం రెవెన్యూ సర్వే చేసి సింగరేణికి అప్పగించిన రికార్డులో కూడా వాటిలో కూడా పి పి ప్రభుత్వ భూమి అని అన్నారు వాస్తవానికి ప్రభుత్వ భూమి పిపి సర్వే నెంబర్ 12 అసైన్డ్ సర్వేనెంబర్ 315 అ భూమి అని దానిని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించి పహానిలు పట్టాలు ఇచ్చారని ఫారెస్ట్ అధికారులు భూమిని ఇద్దరి మధ్యన పొంతనలేని రికార్డులతో రైతులకు ఇబ్బందులకు గురిచేసి నోటీసులు ఇవ్వడం కేవలం బీసీలు ఎస్సీలకు భూమి సాగు చేసి జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు అన్నారు సింగరేణి బొగ్గు గనికి స్వాధీన పరచడానికి అడ్డు లేకుండా రైతులను బెదిరించి భూములను స్వాధీనపర్చుకోవడానికి భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు అటవీశాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ. బీసీలకు అసైన్డ్. పోడు భూమి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని వెంటనే ప్రభుత్వం రైతులందరికీ పట్టాలు ఇచ్చి హామిని నిలుపుకోవాలని విజ్ఞప్తి చేశారు

అటవీశాఖ, రెవెన్యూ శాఖా అధికారులు రైతులకు న్యాయం చేసే దిశగా ప్రతి రైతుకు ఒక్కొక్కరికి 5 ఎకరాలు పట్టా ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపి ఆదుకోవాలని అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు అరిగల మధుకర్ గౌడ్. జిట్టవేణి వెంకటేష్. జిట్టవేణి హనుమంతు. చేపూరి వెంకట స్వామి గౌడ్ జిట్ట వేణి మహేష్. నాయన వేణి అనిల్ జటంగుల సాయి. పడాల రాకేష్ తదితర రైతులు పాల్గొన్నారు

# ఏపీ టెట్ లో మెరిసిన ఏవీఎం విద్యార్థులను అభినందించిన సంస్థ అధినేత విష్ణుమూర్తి.




అక్షర విజేత, కోటనందూరు.

కాకినాడ జిల్లా, కోటనందూరు లో గల ఏవీఎం కోచింగ్ సెంటర్లో టెట్ పరీక్ష కోసం కోచింగ్ తీసుకున్న ఇద్దరు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్లో మొదటి పది ర్యాంకుల్లో స్థానం సంపాదించారు. కోటనందూరు గ్రామానికి చెందిన కుప్పా మణికంతేశ్వరి తండ్రి నూకరాజు(రాజు) 150 మార్కులకు గాను 142 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎనిమిదో ర్యాంకు సాధించగా, గన్నవరం గ్రామానికి చెందిన గుడివాడ సాయి అంబిక తండ్రి శ్రీరామ్ మూర్తి 150 మార్కులకు గాను 140 మార్కులు సాధించి పదవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఏవీఎం కోచింగ్ సంస్థ అధినేత అల్లు విష్ణుమూర్తి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, నిరంతరం శ్రమిస్తేనే ర్యాంకులు వస్తాయని, పెద్దపెద్ద సంస్థలను చూసి మోసపోవద్దని, పక్కా ప్రణాళిక, నిరంతరం గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచిస్తుందని, ఎటువంటి కాంపిటీటివ్ పరీక్షలకైనా మా సంస్థ ఈ విధంగా కోచింగ్ ఇస్తుందని తెలియజేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

## ఘనంగా నల్లు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు బోడపట్ల సతీష్ గౌడ్, మహేందర్, రవి నాయక్, శ్రీశైలం, ఉప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా గుండు వెంకటేష్ నియామకం



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషెర్మెన్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిన్నకోడూరు గ్రామానికి గుండు వెంకటేష్ ను నియామిస్తూ నియామక పత్రాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ చేతులమీదుగా అందజేశారు .ఈ నియామకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి జారీచేశారు .ఈ కార్యక్రమంలో మీసం నాగరాజ్ యాదవ్ ప్రభుత్వం మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ,పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేయాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ ,ఎస్ స్సి. సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్ ,నాయకులూ తాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లల బరువు ఎత్తు కొలతల పరిశీలన



అక్షర విజేత
నిజామాబాద్ జిల్లా మోస్రా మండలంలోని గోవూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త సురేఖ ఆధ్వర్యంలో పిల్లల బరువు ఎత్తులు కొలతలను పరిశీలించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు క్రమం తప్పకుండా పట్టాలని పౌష్టిక ఆహారం తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో బాలింతలు వారి పిల్లల తో మరియు అంగన్వాడి స్కూల్ పిల్లలు ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియన వ్యక్తి మృతదేహం లభ్యం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ రోడ్డు శివారు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం మృతి చెందారు. కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐ సోనియా తెలిపిన వివరాల ప్రకారం.. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, శరీరం పై ఎలాంటి గాయాలు కూడా లేవని అన్నారు. దీంతో మృతదేహాన్ని సిర్పూర్ (టి) మార్చరీకి తరలించడం జరిగింది. ఎవరైనా గుర్తు పడితే రూరల్ పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు.

## రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
ౖతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా మంగళవారం రోజు వానాకాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ప్రధమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడడం జరిగింది అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈరోజు మర్కుక్ రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ మండల వ్యవసాయ అధికారులు టి నాగేందర్ రెడ్డి, వసంత రావు, శేష శయన, ప్రగతి ములుగు వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది.అనంతరం రైతులకు ఈ వానాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

## స్వామి వివేకానంద జాతీయ అవార్డును అందుకున్న ముసిని సత్యం




అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ పట్టణానికి చెందిన ముసిని సత్యం ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా వెస్ట్రన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీద ముసిని సత్యం జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా సోషల్ ఆక్టివిటీస్ లో ఇప్పుడున్న యువత మంచి మార్గంలో నడవాలని సందేశం ఇవ్వడంలో చేసినందుకు గాను సామాజిక సేవ చేసినందుకు గాని అవార్డును గుర్తించి అందించారు అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు

ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు.బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని సేవ చేశానని తెలిపారు

## మర్పడగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక క్లాసులు



కొండపాకజూన్25అక్షర విజేత
కొండపాక మండలంలోని మర్పడగ గ్రామంలో ప్రభుత్వ%్ణూనాబీ వీ్రూా% పాఠశాల లో దేశ్ పాండే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ ఐదవ తరగతి నుంచి 8వ తరగతి వరకు తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ లో మాట్లాడడానికి మరియు ఇంగ్లీష్ భాష పైన పట్టు సాధించడానికి ప్రత్యేకంగా క్లాసులు నిర్వహించే విధంగా సూచించారు ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదేశించారు.



అక్షర విజేత సిద్దిపేట
మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం అమలుపై చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ జీవనోపాదులను పెంపొందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలు గరిష్టంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి పాలసీ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15185 యూనిట్లతో 18788 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు బ్యాంకు లింకేజీ / స్త్రీ నిధి / ఎమ్. యస్ ద్వారా 189 కోట్ల 12 లక్షల రూపాయలతో లబ్ధి చేకూర్చేందుకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఎస్ హెచ్ జి మహిళలకు పాడి గేదలు/ ఆవులు, పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్, మిల్క్ పార్లర్, కష్టం హేరింగ్ సెంటర్స్, మీసేవ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, మిల్క్ పార్లర్స్, స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్, ఎంఎస్ క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ సోలార్ యూనిట్స్ అందించుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. రొటీన్ గా కాకుండా జిల్లాలో ఏ యూనిట్లను స్థాపించడం ద్వారా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచి మహిళా సంఘాలకు అధిక లాభాలను ఆదించిపెట్టేలా యూనిట్ల ఎంపిక జరగాలని అన్నారు. యూనిట్ల ఎంపిక జరిగేటప్పుడు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ఎంపిక చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్, జిల్లా అశోక్ సంవర్తకశాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, ఏడి ఫిషరీస్ మల్లేశం, ఎల్డిఎం హరిబాబు, ఈడియం ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, జిఎం ఇండస్ట్రీస్ గణేష్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజు కొనసాగుతున్న కార్మికుల ఆందోళన



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:ఏలేశ్వరంమండలంలోని చిన్నింపేట జీడీ పిక్కల పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన ఆందోళన నేటికి 25వ రోజుకు చేరుతుంది. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లడుతూ యాజమాన్యం కనీసం కార్మికులతో మాట్లాడడానికి సిద్ధపడకపోవడం అన్యాయమని అన్నారు .పనిచేయించుకుని ఇప్పుడు వారిని సంబంధం లేని వ్యక్తులుగా చూడడం సరికాదని వారన్నారు .తక్షణమే కార్మికులను పరిశ్రమలోకి తీసుకుని ప్రొడక్షన్ పెంచి పని కల్పించాలని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులకు అండగా నిలవాలని కోరారు. ఇప్పటి వరకు కార్మికుల చేత పని భారం పెంచి లాభాలు సంపాదించిన యాజమాన్యం ఇప్పుడు కార్మికులంటేనే దూరంగా పెట్టే పరిస్థితి కార్మిక చట్టాలకు వ్యతిరేకించడమే అన్నారు. అందరికీ ఉపాధి కాపాడాలని ,కార్మిక చట్టాలు ఈ పరిశ్రమలో అమలు చేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్. సాల్మన్ రాజు, బి. నాని, ఎన్. సుబ్బారావు, బి. అప్పారావు ,వై. చిన్ని, వి .సతీష్, ఏ. కుమారి, ఏ. రత్నం, ఎం. ప్రియాంక ,సూర్యావతి, గౌరీ,దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగ లపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం " సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, మర్కుక్ కస్తూర్బా స్కూల్ విద్యార్థినిలకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు రేపు అందజేయడం జరుగుతుంది.

విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం



SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రిన్సిపాళ్లతో ఏం ఎల్ ఏ సమీక్ష..



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిణి శైలజ, జిల్లాలోని అన్ని యంజేపీ, సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, మైనారిటీ, యూఆర్ఎస్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ మరియు స్పెషల్ ఆఫీసర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో పలు అంశాలపై సుదీర్ఘంగా ఏం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు చర్చించారు. పలు స్కూళ్లలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు ఆయా స్కూల్స్ ప్రిన్సిపాల్స్ ను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదార్లకు ఎమ్మెల్యే సూచించారు. కొన్ని పాఠశాలల్లో త్రాగు నీరు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్, విద్యుత్ సరఫరా లో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రతిపాదనలు తయారు చేసి తీసుకురావాలని సూచించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## భీమవరంలో " కల్కి" సినిమా సందర్భంగా ప్రభాస్ అభిమానులు కార్లతో వినూత్న ప్రదర్శన....



అక్షరవిజేతభీమవరం:
భీమవరంలో ప్రభాస్ కల్కి మనియా.. మొదలైంది. అభిమానులు బ్యానర్స్ కడుతూ వాటి అభిమానం చాటుకోవడంతోపాటు కార్లతో ర్యాలీ చేపట్టి కల్కి ఆకారంతో ఆకట్టుకుంటున్నారు. భీమవరంలో అభిమానులు కార్లతో ర్యాలీ నిర్వహించి కల్కి ఆకారంలో ప్రదర్శన చేశారు. భీమవరం యూత్ క్లబ్ రోడ్డులోని కే కన్వర్షన్ హాల్ వద్ద భీమవరం ప్రభాస్ అభిమానులు సుమారు 17 కార్లతో "కే ఏ కే ఎల్ కి" (కల్కి) అనే అక్షరాల ఆహారంలో ప్రదర్శన చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బొమ్మనర్సమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజు మధ్యాహ్నం మరణించింది.మొబైల్ ఫోన్ ద్వారా విషయం తెలుసుకున్న మర్కుక్ మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,ల చేతుల మీదుగా అందజేశారు.అలాగే మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి 500,వార్డు సభ్యులు కొండ గాలేష్ 500 రూపాయలు అందజేశారు.వారితో పాటు గ్రామస్తులు బొమ్మని శ్రీహరి తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



అక్షర విజేత, మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ తో పాటు మండలంలోని పాలెం గ్రామంలో ఎట్టకేలకు మోర్తాడ్ తాసిల్దార్ సత్యనారాయణ స్పందించి మోర్తాడ్, పాలెం గ్రామాలలో ఇసుక నిలువలను మోర్తాడ్ ఆర్ఐ రంజిత్ ద్వారా ఇసుక నిల్వలను సీజ్ చేయించారు. సీజ్ చేసిన ఇసుక నిల్వల చుట్టూ కొందరు వీఆర్వోలను, గ్రామ సేవకులను కాపలాగా పెట్టారు, అంతేకాకుండా సీజ్ చేసిన ఇసుక అక్రమ నిలువల చుట్టూ అక్రమార్కులు సీజ్ చేసిన ఇసుక నిల్వలను గుట్టు చప్పుడు కాకుండా, తరలించకపోకుండా, ఇసుక నిల్వల చుట్టూ గీతలు గీశారు. మోర్తాడ్ గ్రామంలోని లోని దళితవాడ ప్రాంతంలో గల క్రీడా మైదానం పక్కనే గల కల్లుబట్టి సమీపంలో గల అక్రమ ఇసుక నిల్వలను, సురేష్ కాలనీ లో గల పెట్రోల్ బంక్ సమీపంలో అక్రమ ఇసుక నిల్వలను, మోర్తాడ్ హైవే బైపాస్ రోడ్డు నుండి పాలెం వెళ్లే మార్గమధ్యంలో పాలెంరోడ్డు పక్కనే గల అక్రమ ఇసుక నిలువల డంపులను సోమవారం ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న విలువ సుమారు రెండు లక్షల పైగా ఉంటుందని అధికారులు అంచన వేశారు. సీజ్ చేసిన అక్రమ ఇసుక నిలువల డంపులను అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని రెవెన్యూ అధికారులు ఇక నిలువలను సీజ్ చేసినప్పటికీ మీడియా ఒత్తిడి చేసే వరకు ఇసుక నిలువలసి విషయం బయటకు రాకుండా చూడడం వెనుక రెవెన్యూ అధికారుల మర్మమేమిటో అర్థం కావడం లేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ముడుపుల పేరాశ తెలియదు గానీ, జోరుగా రోడ్డు వెంట అక్రమంగా ఇసుక నిల్వలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, రెవెన్యూ అధికారులకు కనిపించలేదా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీజ్ చేసిన ఇసుక నిల్వలు అక్రమార్కులు తరలించుకు పోకుండా కఠిన చర్యలు చేపట్టినట్లు మోర్తాడ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ విలేకరులతో తెలిపారు. ఇకనుండి అభివృద్ధి పనుల ఇసుకను అందించే ముందు పోలీసుల సహకారం తీసుకొని పోలీసులను ఏర్పాటు చేస్తామని రెవెన్యూ అధికారులు తెలియజేయడం, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మేలుకొనడం గమనర్హం. మండలంలో ఇసుక పాయింట్లు ఉండే కాకుండా, పెద్ద వాగు వెంబడి గ్రామాలలో ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, కేసులు నమోదు చేసి, ఇసుక వాహనాలను కోర్టుకు పంపిస్తామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ఏది ఏమైనా సీజ్ చేసిన అక్రమ ఇసుక నిలువల డంపులను అక్రమార్కులు తరలించకుండా కఠిన చర్యలు చేపట్టి, సీజ్ చేసిన ఇసుకను మీడియా సమక్షంలో, లేదా ఆర్డిఓ సమక్షంలో అభివృద్ధి పనులకు ఉపయోగించాలని పలువురు కోరుతున్నారు. ఏదిఏమైనా అక్రమ ఇసుక నిల్వల డంపులను రెవెన్యూ అధికారులు సీజ్ చేయడం చేయడం గమనర్హం.

తిమ్మాపూర్ గ్రామంలో అక్రమ ఇసుకనిలువల మాటేమిటి?

నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇసుక నిలువలు డంపులుగా ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారి పక్కనే గల కమాన్ బైపాస్ రోడ్డు నుండి తిమ్మాపూర్ గ్రామంలోకివెళ్లే వడ్డేర కాలనీ ముందుగల కాంపౌండ్ వాల్ లాంటిది నిర్మించిన వాటి ముందు ఇసుక నిల్వలు ఉన్నట్లు, అంతేకాకుండా వడ్డెర కాలనీ దాటి ముందుకు వెళితే రోడ్డు ఒక వైపు ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. వీటిని సైతం సీజ్ చేయకపోవడం పట్ల రెవెన్యూ అధికారుల తీరుపట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ పాలనలో వడ్డట్ గ్రామంలో ఇంటి నిర్మాణం కోసం ఒక వ్యక్తి అభివృద్ధి పనుల ఇసుకను కొనుగోలు చేశారు. ముహూర్తం బాగా లేకపోవడంతో ఇంటి నిర్మాణం కొద్ది రోజులు వాయిదా వేసుకున్నారు. దీంతో కొందరు గిట్టని వారు ఇది అక్రమ ఇసుక నిలువ డంపు అని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. మరి మిగతా గ్రామంలో అక్రమ ఇసుక డంపులు ఉన్నప్పటికీ ఎందుకు ఫీల్ చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అందరికీ ఒకే చట్టం వర్తించేలా అధికారులు విధులు నిర్వర్తించాలని మండల వాసులు కోరుతున్నారు. ఏది ఏమైనా అప్పటికి రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక నిల్వల డంపులను సిజ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా రఘు వీరా రెడ్డి జన్మదిన వేడుకలు - జన్మదినోత్సవ సందర్భంగా 60 మంది రక్తదానం




అక్షర విజేత మరిపెడ:-
కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షుడు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి తరలి వచ్చి కేక్ కట్ చేసి సాల్వలతో సత్కరించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రఘు వీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు.స్వయంగా జన్మదినోత్సవం జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి కూడా రక్తదానం చేశారు.శ్రేయోభిలాషులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక మొత్తంలో పాల్గొని జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లు శ్రీకాంత్ రెడ్డి,తేజవత్ నెహ్రు నాయక్,విజయ్ నాయక్, ఎల్లంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరాభద్రం, సాయి,శ్రీను, పులుసు మల్లేశం, దేవేందర్ చారి,విజయ్ నాయక్, నాయక్,సిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ తో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సమావేశం
## పాల్గొన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీమంత్రి హరీష్ రావు





అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
మాజీ సీఎం కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామ సమీపంలోని తమ వ్యవసాయ క్షేత్రంలో నిర్మించుకున్న ఫామ్ హౌస్ కు 9 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎమ్మెల్సీలు కెసిఆర్ తో మంగళవారం రోజున మధ్యాహ్న సమయంలో సమావేశం అయ్యారు. ఉదయాన్నే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు కెసిఆర్ ఫామ్ హౌస్ కు చేరుకున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు ఒక్కరొక్కరుగా పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళుతున్న విషయం గురించి చర్చించినట్లు సమాచారం. మిగిలిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పార్టీ నేతలకు భరోసా కల్పించడం, పార్టీ భవిష్యత్తు వ్యూహం పై ముఖ్య నేతలకు గులాబి పార్టీ అధినేత కెసిఆర్ దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే వివేకానంద, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, షేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కే గాంధీ, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మెదక్ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, సనత్ నగర్ ఎమ్మెల్సీ దండం విట్టల్ తదితర నాయకులు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తల కృషిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి...



లిఅక్షరవిజేత,భీమవరం :
ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ ప్రయోగాలే కాదు అంతరిక్షంలో ఉన్న వ్యర్థాలను కూడా పర్యావరణానికి హాని జరగకుండా క్రిందకి దించే విధంగా రూపొందించిన పుష్పక్ ప్రపంచంలో ఇదే ప్రథమం కావటం భారత శాస్త్రవేత్తల దేశభక్తికిది తర్కానమని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.ఎం జగపతి రాజు అన్నారు. ఇస్రో ఆధ్వర్యంలో( రీ యూజబుల్ లాంచ్ వెహికల్) పుష్పక్ విజయవంతంగా ప్రయోగించిన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జనవిజ్ఞాన వేదిక , ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఇటువంటి ప్రయోగాలు పై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి భవిష్యత్తులో తాము కూడా శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యం సాధించే విధంగా లక్ష సాధన తో విజయాలు సాధించాలని ఆయన సూచించారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకూడా రంగసాయి మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ ఎటువంటి ప్రయోగాలు జరిగిన ముందుగా విద్యార్థుల్లో స్ఫూర్తి కలగాలని విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ డాక్టర్ కె ఎం గణేష్ , శ్రీ విజ్ఞాన వేదిక కు చెందిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 26,2024
హైదరాబాద్

## భీమవరం పలు సేవా కార్యక్రమాలతో కనుమూరి బాపిరాజు పుట్టిన రోజు వేడుకలు...

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్...!




లిఅక్షరవిజేత,భీమవరం: భీమవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో ఘనంగా కనుమూరి బాపిరాజు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ముందుగా అంకెం. సీతా రామ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్టింగ్ చేశారు అనంతరం పేదలకు వృద్ధులకు మామిడి పండ్లు పంపిణీ చేశారు సీతారామ్ మాట్లాడుతూ మా గురువు కనుమూరి బాపిరాజు ఎమ్మెల్యే గా ప్రస్థానం మొదలు పెట్టి ఆ రోజు ఇందిరగాంధీ తో ఈ రోజున రాహుల్ గాంధీనీ ప్రధానిగా చూడాలని ఆశ ఆయనది.ఆయన నర్సాపురం పార్లమెంట్ సభ్యులుగా మరియు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా పని చేశారు పార్టీలకు అతీతంగా బాపిరాజు ని ప్రజలు కు నిస్వార్థ సేవలు అందించారు ఆ రోజుల్లో కృష్ణా జిల్లాకి ఉప్పుటేరు వంతెన నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారు జిల్లాలో రైల్వే డబల్ లైన్లు రావడానికి కారణం మన బాపిరాజు నర్సాపురం పార్లమెంట్లో అభివృద్ధికి కృషి చేసిన బాపిరాజు కావడం గమనార్హం భీమవరంలో పాస్ పోర్ట్ కార్యాలయం తీసుకు వచ్చిన ఘనత బాపిరాజు ఆయన పుట్టినరోజులు వేడుకల్లో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నాను భీమవరం కాంగ్రెస్ పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు న్నాను ఈ కార్యక్రమంలో జిల్లాయూత్ అధ్యక్షులు సోము. నాగ కేశవ్ బాబు కాంగ్రెస్ నాయకులు బోనం.రవికుమార్,ఎ.వి.రామరాజు ,కొల్లి .సత్య శ్రీనివాస్, ఎస్. దేవకుమార్, ఎం.డి. రమేష్ ,గనిశెట్టి .కృష్ణమోహన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఐదేళ్ల పదవీ కాలం మర్చిపోలేనిది -జడ్పీ చైర్మన్ విఠల్ రావు




అక్షర విజేత, మాక్లూర్ : ప్రజలు ఇచ్చిన పదవీ కాలాన్ని ప్రజా సంక్షేమం కోసమే పాటుపడిన తన ఐదేళ్ల చైర్మన్ పదవి కాలం ఎంతో సంతృప్తినిచ్చిందని జడ్పీ చైర్మన్ విఠల్ రావు అభిప్రాయపడ్డారు.మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం చివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విఠల్ రావ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ రాజేశ్వర్ మృతికి సంతాపం ప్రకటిస్తూ ఒక్క నిముషం మౌనం పాటించారు. అనంతరం ఎజెండా అంశాలను ప్రస్తావిస్తూ అధికారులకు అదేశాలిచ్చారు.ప్రభుత్వాలు వేరైనా ప్రజల పక్షాన నిలిచిన నాయకులకు ఎప్పుడైనా మనుగడ ఉంటుందని గుర్తు చేశారు.తన నిధుల నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి నిధులు కేటాయించానని విఠల్ రావు పేర్కొన్నారు.సామాన్య కుటుంబం నుంచి ఎంపీపీ స్థాయిగా అవకాశం కల్పించిన ప్రజలకు ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.ఐదేళ్ల పాటు సహకరించిన ప్రజలు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సమావేశంలో పలువురు సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా పదవీ కాలం పూర్తిచేసుకుంటున్న సభ్యులను సన్మానించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సుజాత,ఎంపిడివో క్రాంతి,ఎమ్మార్వో షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి



అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా ములుగు మండలం తానేదర్ పల్లి గ్రామంలో మందాల నర్సమ్మ కు యాక్సిడెంట్ జరిగింది.హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ములుగు మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు లింగారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటుగొల్లపల్లి శంకర్ గౌడ్, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి రాజు గౌడ్,గుండ్ల అశోక్ గౌడ్, యటకారి ఆంజనేయులు, దయాకర్ రెడ్డి, కనకయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమిలో పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలి -జిల్లా మేజిస్ట్రేట్ కు వినతి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని కుప్కాల్ గ్రామానికి చెందిన మూడ్ దేవ్ సింగ్, కం అల్దీప్ సింగ్, మూడ్ లాల్ సింగ్ క్యామ్ దీప్ సింగ్, జన్మత 2005 నుండి ఆస్కల్ చెరువు పక్కనే గల అటవీ భూమిని చదును చేసుకుంటూ, సాగు చేసుకుంటూ, పంటలు పండించుకుంటూ, తమ కుటుంబాలను పోషించుకు ంటున్నామని నిజాంబాద్ జిల్లా మేజిస్ట్రేట్ కు తమ గోడును వినతిపత్రం ద్వారా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మూడ్ సింగ్ జిల్లా మేజిస్ట్రేట్కు అందించిన వినతిపత్రాన్ని విలేకరులకు ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. గత 20 సంవత్సరాలుగా తాము అటవీభూములను జన్మతసాగు చేసుకుంటున్నామని వారు వినతిపత్రంలో తెలిపారు. పంటలు సాగు చేసే సమయంలో అటవీ అధికారులు అక్కడికి వచ్చి ప్రతిసారి డబ్బులు ఇవ్వకపోతే, తాము సాగుచేస్తున్న పంట భూములలో మొక్కలు నాటుతామని అటవీ అధికారులు బెదిరిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ ఉండేవారని వినతిపత్రంలో జిల్లా మేజిస్ట్రేట్ కు ఫిర్యాదు లో పేర్కొన్నారు. డబ్బులు చెల్లించిన వారికి పంట భూములు సాగు చేసుకునేందుకు అటవీ శాఖ అధికారులు హద్దుల బౌండరిలను తొలగించి పూడ్చివేసి అనుమతి ఇస్తున్నారని, తాము డబ్బులు ఇచ్చుకోలేని పరిస్థితి ఉందని జిల్లా మేజిస్ట్రేట్ కు అందించిన వినతి పతంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. పంట భూముల్లోచదును చేసుకొని పంటలు వేసుకునేందుకు అటవీ శాఖ అధికారులకు 50,000, బోరు వేసుకోవడానికి 70,000 వేలు ముడుపులను డిమాండ్ చేసేవారని బాధితుడు మూడ్ దేవ్ సింగ్ అటవీ శాఖ అధికారుల ముడుపులపై సైతం జిల్లా మేజిస్ట్రేట్ కు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారుల ఇబ్బందులకు తట్టుకోలేక, అటు డబ్బు లేక, పంటలు సాగు చేయలేక ఈ మధ్యకాలంలో తన సొంత అన్నయ్య మానసిక క్షోభ అనుభవిస్తూ మృతి చెందాడని కుప్కాల్ గ్రామానికి చెందిన మూడ్ దేవ్ సింగ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున మా కుటుంబ కుటుంబ దుస్థితిని పరిశీలించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన అటవీ హక్కుల చట్టం ప్రకారం తమ కుటుంబ సభ్యులు తాము భూమిని సాగు చేసుకునేలా, పంటలు పండించుకునేలా భీంగల్ అటవీ శాఖ అధికారులతో అనుమతిని ఇప్పించి తమ కుటుంబానికి, మాకు న్యాయం చేయాలని జిల్లా మేజిస్ట్రేట్కు ఫిర్యాదులో వినతిపత్రంలో తన గోడును విన్నవించారు. ఈసారి పంటలు వేసుకోవాలంటే, అడవి శాఖ అధికారులకు డబ్బులు ఇచ్చే స్తోమత లేదని, అందుకే అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని, జిల్లా మేజిస్ట్రేట్ న్యాయమూర్తి గారు తమకు న్యాయం చేయాలని వినపత్రంలో బాధిత రైతు ముడ్ దేవ్ సింగ్ జిల్లా మేజిస్ట్రేట్ కు కోరారు. తాము ప్రకృతికి ఎలాంటి హామీ తలపెట్టమని, ప్రకృతికి ఎలాంటి హాని పెట్టకుండా పంటలు సాగు చేసుకుంటామని, జిల్లా మేజిస్ట్రేట్ తమ బాధిత కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని, తమ జీవిత ఆధారమైన అటవీ భూమిని 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ బ్రతుకుతున్నామని, ఈసారి అలాగే అటవీ హక్కు చట్టం కల్పించి న్యాయం చేసి, తాము పంటలు సాగు చేసుకుని జీవించేలా న్యాయం చేయాలని భీంగల్ మండలంలోని కుప్కల్ గ్రామానికి చెందిన మూడ్ దేవి సింగ్ జిల్లా మేజిస్ట్రేట్ కు వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా మేజిస్ట్రేట్ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సర్వత్ర స్థానిక గ్రామస్తులు, మండల వాసులు కోరుతున్నారు. అంతేకాకుండా జిల్లా మేజిక్ స్టేట్ స్వయంగా వినతి పత్రం అందించడం వల్ల న్యాయం జరిగేనా అని స్థానిక, మండల వాసులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా జిల్లా మేజిస్ట్రేట్ కు దేవి సింగ్ అందించిన వినతిపత్రం మేరకు జిల్లా మేజిస్ట్రేట్ , న్యాయమూర్తి వెంటనే స్పందించి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ముడుపులకు వేధిస్తున్న అధికారులపై సైతం మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు మేధావులు, పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్యముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపిటిసి తుమ్మల లక్ష్మీ నర్సమ్మ,బిఆర్ఎస్ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ గత ఐదు సంవత్సరాల నుండి పదవుల తోటి సంబంధం లేకుండా విద్యార్థుల విద్యకు సంబంధించిన అన్ని సౌకర్యాలు అందజేసిన తుమ్మల కనకయ్య ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. అనంతరం తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాల లో చదివిన వారే నేడు గొప్ప గొప్ప అధికార పదవుల్లో ఉన్నారని,ప్రభుత్వ పాటశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని,చక్కని బోధన ఉంటుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు,విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తీర్చిడానికి శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు.ఈ పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయులు అనంతరం తుమ్మల కనకయ్య ముదిరాజును శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ బచ్చుల జహంగీర్, బచ్చుల సతీష్, గోగు ప్రసాద్,ఉపాధ్యాయులు,బి ఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని విధులనుండి తొలగించండి



అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల తిరుమల కాలనీకి చెందిన గురిజాల శివకుమార్ తన భార్య గురజాలనవ్య మేనమామ అయిన వేల్పూరు మండలంలోని చెంగల్ గ్రామంలో ఉపాధ్యాయునిగా వృత్తి చేస్తూ, తనపై దాడి చేశాడని, రౌడీల వ్యవహరించే పెరికిట్ గ్రామానికి చెందిన సిర్లంచ రమేష్ అనే రౌడీల వివరిస్తూ తనపై , తోటి అనుచరులతో,దాడికి పాల్పడి దాడి చేసిన, ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని, విధుల నుండి వెంటనే తొలగించాలని ఆర్మూర్ పట్టణ కేంద్రానికి చెందిన గురజాల శివకుమార్ మంగళవారం రోజు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. తాను అవతలి వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని బాధితుడు గురజాల శివకుమార్ తెలిపారు. అప్పుడప్పుడు తన భార్యతో గొడవలు జరిగేవని, దీంతో తన భార్య గురిజాల నవ్య తన మేనమామ అయిన సిరిలంచ రమేష్ పెర్కిట్లో నివాసం ఉంటాడని, తన భార్య తన మేనమామ అయిన అనే ఉపాధ్యాయిని ఇంటికి వెళ్లిందన్నారు. తన భార్య నవ్యను తీసుకురావడానికి17-5-2024-రోజున గ్రామానికి వెళ్లగా రాత్రి 8:30 ప్రాంతంలో ఉపాధ్యాయ వృత్తి కొనసాగిస్తున్న తన భార్య మేనమామ సిర్లంచ రమేష్ తో పాటు మరో నలుగురిని కత్తులతో తీసుకువచ్చి తనపై దాడికి పాల్పడ్డాడని, ఈ విషయమై ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆర్మూర్ పోలీసులు సైతం పలు సెక్షన్ల కేసులు నమోదు చేశారని, అయినప్పటికీ స్టేషన్ బెయిల్ మంజూరు చేయించుకుని విధులు నిర్వహిస్తున్నాడని బాధితులు గురజాల శివకుమార్ పేర్కొన్నారు. తనపై దాడికి పాల్పడ్డ సంఘటన సీసీ కెమెరాలో నమోదయిందని, సీసీ కెమెరా లో రికార్డ్ అయిన వాటిని పెన్ డ్రైవ్ లో భద్రపరిచి పోలీసులకు, మరియు జిల్లా విద్యాశాఖ అధికారికి అందించడం జరిగిందన్నారు. తన భార్య మేనమామ అయిన ఉపాధ్యాయుడు భార్య సైతం విడాకులు తీసుకునేందుకు కోర్టులో కేసు వేసిందన్నారు. రౌడిలా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయునిపై, ఆర్మూర్ తో పాటు, నిర్మల్ లో, ఎడపల్లి లో, పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయని బాధితులు గురజాల శివకుమార్ విద్యాశాఖ అధికారికి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి కే అన్యాయం చేస్తున్నఇట్టి ఉపాధ్యాయుని విధుల నుండి పూర్తిస్థాయి విచారణ జరిపి విధుల నుండి తొలగించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినత్పత్రం అందజేయడమే కాకుండా, ఇట్టి కాపీలను, దాడికి పాల్పడ్డ సంఘటన పెన్ డ్రైవ్ ను ఆర్మూర్, ఎడపల్లి, నిర్మల్ పోలీస్ స్టేషన్ల లో ఇట్టి కాపీలను న్యాయం చేయాలంటూ ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు అందజేసినట్లు బాధితులు గురిజాల శివకుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు, పోలీస్ స్టేషన్లో అధికారులకు వినతి పత్రం ద్వారా అందజేశారు.

## మానవత్వం చాటుకున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు - ఆపదలో ఆదుకునే ఆపన్న హస్తుడు



అక్షర విజేత మరిపెడ:- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోట్యా తండా గ్రామ పంచాయతీలోని జాల్ తండాలో సోమవారం జరిగిన కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయిన ఇంటిని పరిశీలించి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిస్తూ ఆర్థిక సహాయం చేశారు.రెవెన్యూ డిపార్ట్మెంట్ తాహాసీల్దార్ తో మాట్లాడి తక్షణమే ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించే విధంగా చూడాలి అని చెప్పారు..ఇప్పుడున్న సమాజంలో ఆపదలో ఉన్న వారిని వచ్చి పలకరించడమే మరిచిపోయిన తరుణంలో,సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్ లలో పెట్టిన పోస్టులను చూసి నేను ఉన్నానంటూ వచ్చి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు.

